www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 8 | వెల రూ.5.00

ప్రజానావ
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 7288825681

Published from: Karimnagar, Circulated to : **Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar**
హైదరాబాద్ | సంపుటి : 02 సంచిక : 222 | శనివారం | 25 జనవరి, 2025



02

## సీఐడీకి కిడ్నీ రాకెట్ కేసు

ఎవరినీ ఉపేక్షించేది లేదన్న మంత్రి



## తెలంగాణ డీఎంఈగా నరేంద్రకుమార్

02

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



02

## హత్య చేసి తగులబెట్టి

దిశ తరహా యువతి దారుణ హత్య
మేడ్చల్ జిల్లాలో దారుణం

# సీఎంకు గ్రాండ్ వెల్కమ్





- దావోస్‌నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న రేవంత్‌రెడ్డి
- భారీ పెట్టుబడులతో విదేశీ పర్యటన విజయవంతం
- శంషాబాద్‌ఎయిర్‌పోర్టులో పార్టీ శ్రేణుల ఘన స్వాగతం
- నాలుగు పథకాలపై నేడు సీఎం హైలెవల్‌మీటింగ్

02

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. దుబాయ్ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చారు. విమానాశ్రయం వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికాయి. ఎమ్మెల్యే దానం నాగేందర్, ఇతర కాంగ్రెస్ నేతలు పుష్పగుచ్ఛం అందించి స్వాగతించారు. మల్‌రెడ్డి రంగారెడ్డి, వెంకటరమణారెడ్డి తదితరులు కూడా స్వాగతం పలికారు.

హైదరాబాద్, జనవరి 24 : సింగపూర్, దావోస్ పర్యటనలను విజయవంతం చేసి భారీగా పెట్టుబడులు తీసుకొచ్చారంటూ నేతలు, కార్యకర్తలు కొనియాడారు. దావోస్‌లో రూ.1,78,950 కోట్ల పెట్టుబడులపై వివిధ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. గత పర్యటనలో రూ.40,232 కోట్ల పెట్టుబడులు రాగా.. ఈసారి నాలుగు రెట్లు పెరిగాయి. తాజా పెట్టుబడులతో దాదాపుగా 50వేల ఉద్యోగాలు రానున్నాయి. మొత్తం 20 సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా సిఎంను కాంగ్రెస్ నేతలు అభినందించారు.

మిగతా 2 లో




# పేదలకు కోటి ఇండ్లు

- తెలంగాణకు అదనంగా ఇవ్వడానికి సిద్ధం
- కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ వెల్లడి
- అభివృద్ధి తప్ప రాజకీయం లేదన్న బండి

కరీంనగర్,జనవరి 24 : ఈ ఏడాది దేశవ్యాప్తంగా కోటి ఇండ్లను నిర్మించబోతున్నట్లు కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ అన్నారు. తెలంగాణకు రావాల్సిన వాటా కంటే ఎక్కువ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. కరీంనగర్ డంప్ యార్డ్‌ను ఎత్తేస్తాం. అందుకు అవసరమైన నిధులన్నీ కేంద్రమే మంజూరు చేస్తుందని అన్నారు. . విద్యుత్ విషయంలోనూ తెలంగాణకు సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నా' అని కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో పలు అభివృద్ధి పనులకు కేంద్రమంత్రి

మిగతా 2 లో

# 20 లక్షల ఇండ్లు ఇవ్వండి



- తెలంగాణ ఇండ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, ప్రణాళిక
- మెట్రో ఫేజ్-2 కింద 6 కారిడార్లను గుర్తించాం
- మూసీ రివర్‌ఫ్రంట్‌డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వండి
- కేంద్రమంత్రి ఖట్టర్‌తో సమీక్షలో సీఎం రేవంత్ విజ్ఞప్తి

02



కరీంనగర్‌లోని తారక హెూటల్‌లో 'ప్రజానావ' తెలుగు దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్, కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ప్రజానావ' దినపత్రిక జర్నలిజం విలువలను పాటిస్తూ, ప్రజల సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి, ప్రభుత్వ పని తీరును ప్రజలకు చేరవేయడంలో చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. వాస్తవాలను ప్రజలకు వివరిస్తూ ఇలాగే ప్రత్యేక ఒరవడి కొనసాగించాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బీఆర్ఎస్ బెజ్జంకి మండల అధ్యక్షుడు పాకాల మైపాల్ రెడ్డి, కెమసారం తిరుపతి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దీటి రాజు, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి ఏల శేఖర్ బాబు, మరాటి రాజు, నాయకులు పాల్గొన్నారు.

- ప్రజానావ, కరీంనగర్

# గజం 1.85 లక్షలు

కూకట్‌పల్లి ప్లాట్ల వేలంలో భారీగా ధర

ప్లాట్ల వేలం అడ్డుకుటామన్న ఎమ్మెల్యే గృహనిర్బంధం



.. వివరాలు 4లో

# వక్ఫ్ సవరణ జేపీసీలో గందరగోళం

సమావేశం నుంచి విపక్ష ఎంపీల సస్పెన్షన్



**న్యూఢిల్లీ,జనవరి 24:** వక్ఫ్ సవరణ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీలో భాగమైన ప్రతిపక్ష ఎంపిలు శుక్రవారం సస్పెండ్‌కు గురయ్యారు. సస్పెండ్‌కు గురైన ఎంపీలలో మహ్మద్ జావైద్, కళ్యాణ్ బెనర్జీ(టిఎంసి), ఎ రాజా (డిఎంకె), అసదుద్దీన్ ఒవైసీ, నాసీర్ హుస్సేన్ (ఎఐఎంఐఎం), మొహిబుల్లా నద్వీ, ఎం అబ్దుల్లా (ఎస్‌పి), అరవింద్ సావంత్, నదీముల్ హక్ (శివసేన యుబిటి), ఇమ్రాన్ మసూద్ (కాంగ్రెస్)ల కు చెందినవారు ఉన్నారు. బిజెపి సమావేశంలో అప్రకటిత

మిగతా 2 లో

# కాంగ్రెస్ పాలనపై అసంతృప్తి



03

- మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. కేసీఆర్ సీఎం
- సిరిసిల్లలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కెటిఆర్



## మెగా కృష్ణారెడ్డి కోసం దావోస్ వెళ్లాలా?

- గోదావరి జలాలు తరలిస్తుంటే ఏం చేస్తున్నారు
- బాబుకు రేవంత్ గురు దక్షిణ చెల్లిస్తున్నారా
- మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు

03

## మంత్రి ఉత్తమ్‌కుమార్ కాన్వాయ్‌కు ప్రమాదం



02

# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

2 | శనివారం | 25 జనవరి 2025


# సీఐడీకి కిడ్నీ రాకెట్ కేసు

## ఎవరినీ ఉపేక్షించేది లేదన్న మంత్రి

**హైదరాబాద్,జనవరి 24 :** కిడ్నీ రాకెట్ కేసును సీఐడీకి అప్పగించాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ అంశాన్ని ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణిస్తోందన్న మంత్రి పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని, ఈ రాకెట్‌లో ఉన్న ప్రతి ఒక్కరిని అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. దోషులకు చట్టప్రకారం కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మరొకరు ఇలాంటి పని చేయాలంటే వణికిపోయేలా చర్యలుంటాయని మంత్రి హెచ్చరించారు.ఈ కేసులో ఇప్పటికే 8 మందిని పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో అలకానంద ఆస్పత్రి చైర్మన్ సుమంత్, మరో వ్యక్తి గోపి ఉన్నారు. మిగతా నిందితుల కోసం పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. ఆరు నెలలుగా అలకానంద ఆస్పత్రి కేంద్రంగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు జరుగుతున్నట్లు విచారణలో తేలింది. ఒక్కో శస్త్ర చికిత్సకు రూ. 50 లక్షలు వసూలు చేస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. అలకానంద ఆస్పత్రిని అధికారులు సీజ్ చేశారు. తమిళనాడు, కర్ణాటకకు చెందిన ఇద్దరు దాతలు, ఇద్దరు గ్రహీతలు గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# వక్ఫ్ సవరణ జేపీసీలో గందరగోళం

మొదటి పేజీ తరువాయి

ఎమర్జెన్సీ కొనసాగుతోందని ప్రతిపక్ష ఎంపీ, టిఎంసి నేత కళ్యాణ్ బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశం కోసం ఢిల్లీకి చేరుకున్న తర్వాత సభకు సంబంధించిన అంశాలు, తేదీలను మార్చినట్లు చెప్పారని అన్నారు. ఫిబ్రవరి5న జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం సమావేశాన్ని ముగించేందుకు బిజెపి త్వరపడుతోందని కళ్యాణ్ బెనర్జీ మండిపడ్డారు. జనవరి 21 వరకు టూర్ ఉందని, జనవరి 24,25 తేదీల్లో సమావేశం ఉంటుందని టూర్ ముగిసిన తర్వాత రాత్రి నోటీసు ఇచ్చారని అన్నారు. జనవరి 30,31 తేదీలకు వాయిదా వేయాలని ఎ.రాజా సహా పలువురు చైర్మన్‌ను అభ్యర్థించారని, కానీ వారు నిరాకరించారని అన్నారు. జనవరి 22 సాయంత్రం 4.00 గంటలకు సవరణ అందించాలని తమకు నోటీసులు పంపారని అన్నారు. మొదట క్లాజ్ వారీగా చర్చ జరపాలని నిర్ణయించారని, గురువారం రాత్రి ఇక్కడకి రాగానే, జనవరి 27న సమావేశాన్ని షెడ్యూల్ చేశామని మాటమార్చిందని అన్నారు. జెపిసి సమావేశంలో ప్రతిపక్షాల ప్రవర్తన పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉందని బిజెపి ఎంపి నిషికాంత్ దూబే ఆరోపించారు. సభలో ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించాయని అన్నారు. తదుపరి సమావేశం జనవరి 27 ఉంటుందని, జనవరి 29న సమర్పణ ఉంటుందని అన్నారు. ప్రతిపక్షాలు ముఖ్యంగా అసదుద్దీన్ ఒవైసీ, జమ్మూకాశ్మీర్ ప్రతినిధులు పాల్గనలేదని, మిర్వాయిజ్ ఉమర్ ఫరూక్‌ను ఆహ్వానించామని చెప్పారని అన్నారు. ప్రతిపక్షాల సూచన మేరకు క్లాజ్ వారీగా చర్చ జరిపేందుకు చైర్మన్ సమావేశాన్ని వాయిదా వేశారని నిషికాంత్ మాట మార్చారు. సమావేశం జనవరి 27న జరగుతుందని, జనవరి 29న స్పీకర్‌కు సమర్పిస్తామని దూబే అన్నారు.

# హత్య చేసి.. తగులబెట్టి

## మేడ్చల్ జిల్లాలో యువతి హత్య...పెట్రోల్ పోసి తగులబెట్టిన దుండగులు

**మేడ్చల్, జనవరి 24 :** మేడ్చల్ జిల్లాలో దారుణం జరిగింది. 25 ఏళ్ల యువతిని బండరాళ్లతో కొట్టి కిరాతకంగా హత్య చేశారు గుర్తు తెలియని దుండగులు. యువతిని హత్య చేసిన అనంతరం మృతదేహాన్ని పెట్రోల్ పోసి తగులబెట్టారు నిందితులు. మేడ్చల్ జిల్లాలోని మునీరాబాద్?లో ఈ ఘటన జరిగింది. స్థానికులు ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. యువతి హత్యపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతురాలు ఎవరు..? ఇక్కడకి ఎలా వచ్చింది..? ఎవరితో వచ్చింది..? అన్న విషయాలపై ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. పరిసర ప్రాంతాల్లోని సీసీ పుటేజీని పరిశీలిస్తున్నారు. అలాగే.. మేడ్చల్ జిల్లాలో నమోదైన మిస్సింగ్ కేసుల వివరాలు ఆరా తీస్తున్నారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల రాష్ట్ర రాజధాని హైదరాబాద్?లో చోటు చేసుకుంటున్న వరుస హత్యలు నగరవాసులను భయాందోళనకు గురి చేస్తున్నాయి. రెండు వారాల క్రితం నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మణికొండ మున్సిపాలిటీ పుప్పాల్ గూడ అనంత పద్మనాభ స్వామి దేవాలయం గుట్టపై జరిగిన డబుల్ మర్డర్ సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటన మురుకవముందే.. తాజాగా మీర్?పేట్లో ఒళ్లు గగుర్పొడిచే హత్య జరిగింది. అనుమానంతో ఓ మాజీ ఆర్మీ జవాన్ భార్యను అత్యంత కిరాతకంగా హతమార్చాడు. చంపిన అనంతరం మృతదేహాన్ని ముక్కలు ముక్కలు చేసి ప్రెజర్ కుక్కర్ లో ఉడకబెట్టాడు. అనంతరం ఆ శరీర భాగాలను ఎండబెట్టి పొడిగా మార్చి దగ్గర్లోని చెరువులో పడేశాడు. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతుండగానే.. తాజాగా మేడ్చల్?లో యువతి దారుణ హత్యకు గురి కావడం గమనార్హం.

# తెలంగాణ డీఎంఈగా డాక్టర్ నరేంద్రకుమార్



## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,జనవరి 24:** తెలంగాణ వైద్య విద్యా సంచాలకుడిగా (డీఎంఈ)గా డాక్టర్ ఎ.నరేంద్ర కుమార్ నియమితులయ్యారు. 2014 నుంచి ఇప్పటివరకు ఇంఛార్జి డీఎంఈలే ఉండగా.. రాష్ట్రంలో తొలి రెగ్యులర్ డీఎంఈగా ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ నరేంద్ర కుమార్ ప్రస్తుతం ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపల్, అదనపు డీఎంఈగా కొనసాగుతున్నారు. ఉస్మానియా వైద్య కళాశాల, గాంధీ వైద్య కళాశాల, ఏపీ ఛాతీ ఆసుపత్రి, కాకతీయ వైద్య కళాశాల (వరంగల్)లో చిన్నపిల్లల సర్జన్‌గా, వైద్య బోధకుడిగా సేవలందించిన ఆయన.. 2001లో ఉస్మానియా వైద్య కళాశాల ప్రొఫెసర్‌గా, పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతిగా బాధ్యతలు చేపట్టారు. డీఎంఈగా నియమితులైన నరేంద్ర కుమార్‌కు తెలంగాణ ప్రభుత్వ వైద్యుల అసోసియేషన్ అభినందనలు తెలిపింది. ఆయన సారథ్యంలో తెలంగాణ వైద్య విద్య కొత్త శిఖరాలను చేరుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేసింది. 2021 డిసెంబర్‌లో డీఎంఈ అదనపు డైరెక్టర్‌గా పదోన్నతిపై వనపర్తి ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా నియమితులయ్యారు. ఆ తర్వాత 2024 మార్చి 14న ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, ఆ తర్వాత ఏర్పడిన తెలంగాణలో దాదాపు 31ఏళ్ల పాటు వైద్యరంగంలో విశేష సేవలందించిన నరేంద్ర కుమార్.. పలు అరుదైన శస్త్రచికిత్సలతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. 2022-23 ఏడాదికి గాను దక్షిణ భారత దేశంలోని అగ్రశ్రేణి వైద్యుల జాబితా (ఇండియా టుడే సర్వే)లోనూ ఆయనకు చోటు దక్కింది. ఈ గుర్తింపు సాధించిన ఏకైక తెలంగాణ ప్రభుత్వ వైద్యుడు ఆయనే కావడం విశేషం. 2022లో ఆయన తెలంగాణ సాంస్కృతిక శాఖ నుంచి ఎన్టీఆర్ జీవిత సాఫల్య పురస్కారం అందుకున్నారు. పలు సందర్భాల్లో తెలంగాణ ప్రభుత్వం నుంచి ప్రశంసా పత్రాలను సైతం స్వీకరించారు. 2023లో ఆయనకు ఐఏపీఎస్ (ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్ సర్జన్స్) ఓరియేషన్ పురస్కారం లభించింది. అలాగే, గతేడాది మార్చిలో రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా దుద్దిళ్ల శ్రీపాదరావు స్మారక పురస్కారాన్ని సైతం అందుకున్నారు.

# ముగిసిన సీఎం దావోస్ పర్యటన



**హైదరాబాద్, జనవరి 24:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన ముగిసింది. రాష్ట్రంలో భారీ పెట్టుబడులే లక్ష్యంగా సాగిన ఆయన పర్యటన విజయవంతమైంది. దుబాయ్ మీదుగా శుక్రవారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఆయనకు కాంగ్రెస్ శ్రేణులు, నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సింగపూర్, దావోస్ పర్యటనలను విజయవంతం చేసి రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకొచ్చారంటూ ప్రశంసించారు. కాగా, దావోస్‌లో వివిధ సంస్థలతో రూ.1,78,950 కోట్ల పెట్టుబడులపై తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. తాజా ఒప్పందాలతో సరికొత్త రికార్డు సృష్టించగా.. దాదాపుగా 50 వేల ఉద్యోగాలు రానున్నాయి. మొత్తం 20 సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బృందం భారీగా పెట్టుబడులు సమీకరించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా సరికొత్త రికార్డులు నెలకొల్పింది. మొత్తం రూ.1,78,950 కోట్ల పెట్టుబడులపై ఒప్పందాలు సాగగా.. గతంతో పోలిస్తే ఈసారి మూడింతలకు మించి ఇన్వెస్ట్‌మెంట్స్ సమీకరించింది. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సారథ్యంలో తెలంగాణ రైజింగ్ బృందం దావోస్‌లో వివిధ పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశాలన్నీ విజయవంతమయ్యాయి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమివ్వటం ప్రపంచ దిగ్గజ పారిశ్రామికవేత్తలను అమితంగా ఆకట్టుకుంది.

### ప్రముఖ సంస్థల పెట్టుబడుల వివరాలివే..

- అమెజాన్ వెబ్ సర్వీసెస్-రూ.60 వేల కోట్లు
- మేఘా ఇంజినీరింగ్ సంస్థ-రూ.15 వేల కోట్లు
- హెచ్‌సీఎల్ సంస్థ-రూ.10 వేల కోట్లు
- జేఎస్‌డబ్ల్యూ-రూ.800 కోట్లు, విప్రో-750 కోట్లు
- 500 కోట్లతో స్కైరూట్ ఏరో స్పేస్ తయారీ, పరీక్షా కేంద్రం
- టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ రూ.15 వేల కోట్ల ప్రాజెక్టులకు ఒప్పందం.
- రూ.5 వేల కోట్ల పెట్టుబడికి అమెరికా సంస్థ ఉర్స్ క్లస్టర్స్ ఒప్పందం.
- 7వేల కోట్ల పెట్టుబడికి మైత్రా గ్రూప్ ఎంవోయూ.
- అక్షత్ గ్రీన్ టెక్ - రూ.7 వేల కోట్లు
- బ్లాక్ స్టోన్ - రూ.4,500 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి.

వీటితో పాటు ఇన్ఫోసిస్, విప్రో వంటి ప్రముఖ సంస్థలు తమ ప్రాంగణాలను పెద్దఎత్తున విస్తరించనున్నట్లు ప్రకటించాయి. ఎక్లాట్ హెల్త్ కేర్ సొల్యూషన్స్ నూతన ప్రాంగణాన్ని నెలకొల్పనుండగా.. సుహానా మసాలా, ఎకో ఫ్యాక్టరీ ఫౌండేషన్ సంయుక్తంగా ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. ఆయా సంస్థల ద్వారా రాష్ట్రంలో 25,800 ఉద్యోగాలు రానున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కాగా.. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం, మెట్రో విస్తరణకు ప్రభుత్వం ఎంచుకున్న భవిష్యత్తు ప్రణాళికలు పెట్టుబడుల వెల్లువకు దోహదపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న తెలంగాణ రైజింగ్ 2050 విజన్ గేమ్ ఛేంజర్‌గా నిలిచింది. అన్ని రంగాలకు అనుకూలమైన వాతావరణమున్న హైదరాబాద్ గ్రేటర్ సిటీ పెట్టుబడుల గమ్యస్థానంగా మరోసారి ప్రపంచానికి చాటిచెప్పినట్లయింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సరళతర పారిశ్రామిక విధానంతో పాటు ఇటీవల ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ ప్రపంచ పారిశ్రామికవేత్తలను దృష్టిని ఆకర్షించింది.



# పేదలకు కోటి ఇండ్లు నిర్మాణం

మొదటి పేజీ తరువాయి

కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ శుక్రవారం శంకుస్థాపనలు, ప్రారంభాలు చేశారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో కరీంనగర్‌కు చేరుకున్న ఖట్టర్‌కు కేంద్రమంత్రి బండి సంజయ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రమంత్రి శంకుస్థాపనలు చేశారు. కరీంనగర్ లో 24 గంటల తాగునీరు, మల్టీ పర్పస్ పార్క్‌ను కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, బండి సంజయ్ కుమార్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం హౌజింగ్ బోర్డు కాలనీలో జరిగే బహిరంగ సభలో కేంద్రమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండిసంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో తనకు ఎలాంటి విభేధాలు లేవని అన్నారు. గంగుల కమలాకర్‌తోనే కొద్దిగా గ్యాప్ ఉందని త్వరలో అదికూడా సెట్ అయిపోతుందన్నారు. కరీంనగర్‌ను అభివృద్ధి చేయడమే తనకు తెలుసన్నారు. జిల్లా అభివృద్ధి కోసం రాజకీయాలలకు అతీతంగా కలిసి పనిచేయాలని కోరుతున్నామన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం కంకణం కట్టుకున్నానన్నారు. కరీంనగర్‌లో నాలుగు వేల ఇండ్లకు నిరంతరాయంగా 24 గంటల పాటు నీళ్లు సరఫరాల అవుతాయన్నారు. పేదరికం నుంచి హర్యానా సీఎంగా, కేంద్రమంత్రిగా ఎదిగిన మనోహర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగడం ఎంతో గర్వకారణమన్నారు. కరీంనగర్‌లో డంప్ యార్డ్‌తో ప్రజలు అల్లాడిపోతున్నారని.. డంపింగ్ యార్డు సమస్య నుంచి కరీంనగర్ ప్రజలకు విముక్తి కల్పిస్తామన్నారు. స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లిస్తే కొట్లాడి సాధించినట్లు తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రసాదం స్కీంలో చేరుస్తున్నామని తెలిపారు. అలాగే కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను రామాయణ్ సర్క్యూట్‌లో చేరుస్తామన్నారు. సిరిసిల్ల, వంగర ప్రాంతాల్లో నవోదయ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో ఈఎస్ఐ ఆస్పత్రిని కూడా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం 10 ఏళ్లలో తెలంగాణకు 12 లక్షల కోట్లు ఖర్చు చేసిందని, రోడ్ల కోసమే లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని, రాష్ట్రంలోని 32 జిల్లాల్లో జాతీయ రహదారులను అభివృద్ధి చేశామని బండి సంజయ్ వెల్లడించారు.

## మంత్రి ఉత్తమ్‌కుమార్ కాన్వాయ్‌కు ప్రమాదం



**హైదరాబాద్, జనవరి 24:** తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ కాన్వాయ్‌కు శుక్రవారం ప్రమాదం జరిగింది. హుజూర్‌నగర్ నుంచి జాన్‌పహాడ్ ఉర్సు ఉత్సవాలకు వెళ్తుండగా.. సూర్యాపేట మండల కేంద్రమైన గరిడేపల్లిలో కాన్వాయ్‌ని ఒక్కసారిగా ఆపడంతో వెనక నుంచి వస్తున్న వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. 8 కార్ల ముందు భాగాలు ధ్వంసమయ్యాయి. మంత్రి ఉత్తమ్‌కు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో భద్రతా సిబ్బంది, నేతలు, కార్యకర్తలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనతో కొంతసేపు ఆందోళన నెలకొంది.

# 20 లక్షల ఇండ్లు ఇవ్వండి

## కేంద్రమంత్రి ఖట్టర్‌తో సమీక్షలో సీఎం రేవంత్ విజ్ఞప్తి




**హైదరాబాద్, జనవరి 24:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 కింద తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశ పట్టణ జనాభాలో ఎనిమిది శాతం ప్రజలు తెలంగాణలో ఉన్నారని సీఎం తెలిపారు. పీఎంఏవై (యూ)తోపాటు పట్టణాభివృద్ధి, విద్యుత్ శాఖల పనితీరుపై కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. బేగంపేటలోని హోటల్ ఐటీసీ కాకతీయలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్‌తో అర్బన్ అండ్ పవన్ సెక్టర్‌పై జరిగిన సమీక్షా సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపర్యటనలో ఉన్న కేంద్రమంత్రి ఖట్టర్ ఉదయం కరీంనగర్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం హైదరాబాద్ చేరుకుని సిఎంతో సమీక్షించారు. పీఎంఏవై 2.0లో చేరిన తొలి రాష్ట్రమైన తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళికతో సన్నద్ధంగా ఉన్నందున రాష్ట్రానికి 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశంలోని మహా నగరాలైన ఢిల్లీ, చెన్నై, బెంగళూరుతో పోల్చితే హైదరాబాద్‌లో మెట్రో కనెక్టవిటీ తక్కువగా ఉందని, ఈ నేపథ్యంలో మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించామని మనోహర్‌లాల్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కారిడార్ -4: నాగోల్-శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), కారిడార్-5: రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), కారిడార్-6: ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), కారిడార్-7: మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), కారిడార్-8: ఎల్ బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ), కారిడార్- 9: రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం-ఫోర్త్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) (40 కి.మీ.) ఉన్నాయని వివరించారు. మొదటి అయిదు కారిడార్ల (76.4 కిమీ) కోసం డీపీఆర్లు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి ఖట్టర్ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తెచ్చారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 కోట్లు వ్యయమవుతుందన్నారు. డీపీఆర్లు ఆమోదించడంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యం (జేవీ) కింద చేపట్టి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీలో మురుగు చేరకుండా నదికి ఇరువైపులా 55 కి.మీ. (మొత్తంగా 110 కి.మీ.) కాలువలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్టీపీల నిర్మాణానికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతోపాటు సమీపంలోని 27 పట్టణ పాలక సంస్థల పరిధిలో మురుగు నీటి నెట్‌వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో సమగ్ర మురుగునీటి మేజర్ ప్లాన్ (సీఎస్ఎంపీ) తయారు చేశామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అమృత్ 2.0 లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా సీఎస్ఎంపీని గుర్తించి నిధులు సమకూర్చాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ఎ÷-లాన్‌ను నోటిఫై చేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. వరంగల్‌లో రూ.41,70 కోట్లతో సమగ్ర భూగర్భ నీటి పారుదల (యూజీడీ) పథకాన్ని చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

# వారం రోజులు అందులోనే..

## తప్పిపోయిన వ్యక్తి.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో ప్రత్యక్షం..

## డ్రైనేజీ నుంచి శబ్దాలు రావడంతో గుర్తించిన స్థానికులు

**హైదరాబాద్, జనవరి 24 :** మెదక్ మండలం అవుసులపల్లి గ్రామనికి చెందిన నాగారం మల్లేష్ అనే వ్యక్తి గత కొద్దిరోజులుగా కనిపించటం లేదు. దీనితో అతని కోసం అంతటా వెతికిన కుటుంబ సభ్యులు చివరకి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసారు. అలాగే మల్లేష్ కనపడటం లేదని,పోస్టర్లు అతికించి, వివిధ వాట్సాప్ గ్రూప్‌లలో అతని ఫోటోను షేర్ చేసారు. అందువల్లే ఇతన్ని బయటకు తీసిన తర్వాత ఇతను ఎవరు అనే విషయన్ని తొందరగా గుర్తించారు. అయితే మల్లేష్ గత వారం రోజుల క్రితం కుంభమేళాకు వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. తిరిగి వచ్చే క్రమంలో నర్సాపూర్‌కు చేరుకున్నానంటూ కుటుంబీకులకు సమాచారం అందించి.. అనంతరం అదృశ్యమయ్యాడు. కాగా అప్పటి నుంచి వారం రోజులుగా కుటుంబీకులు మల్లేశం కోసం వెతక సాగారు. నేడు నర్సాపూర్ ప్రధాన రహదారి పక్కనే ఉన్న అండర్ డ్రైనేజీ పైన గల సిమెంట్ పలకల మధ్యలో నుంచి చేతులు బయటకు పెట్టడంతో, గుర్తించిన స్థానికులు సురక్షితంగా బయటకు తీసి కుటుంబీకులకు, పోలీసులకు సమాచారం అందించారు. అయితే మల్లేశ్‌ను అండర్ గ్రౌండ్ డ్రైనేజీ



నుంచి బయటకు తీసిన స్థానికులు.. అతడ్ని పలు ప్రశ్నలు అడిగినా.. పొంతన లేని సమాధానాలు చెప్పాడు. మతిస్థిమితం కోల్పోయినట్లు స్థాని కులు భావిస్తున్నారు. తాను కుంభమేళా నుంచి వచ్చానని, తనను ఎవరో వెంబడించారని.. అండర్ డ్రైనేజీలోకి తానే వెళ్ళానని అంటున్నాడు. వారం రోజులు తిండి, నీళ్లు లేకుండా డ్రైనేజీలో ఉన్న మల్లేష్‌కి మాత్రం ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# కాంగ్రెస్ పాలనపై అసంతృప్తి

- మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. కెసీఆర్ సీఎం
- సిరిసిల్లలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కెటిఆర్



**రాజన్న సిరిసిల్ల, జనవరి 24:** కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మళ్లీ ఎన్నికలు రాగానే ప్రజలు తగిన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే, సిఎంగా కెసిఆర్ ఉంటారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎంఎల్ఏ కెటిఆర్ అన్నారు. సిరిసిల్లలో శుక్రవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో స్థానిక తెలంగాణ భవన్‌లో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ..పదవీకాలం పూర్తయిన మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. బిఆర్ఎస్‌కు పోయింది అధికారమే కానీ ప్రజల అభిమానం కాదని, మనలోని పోరాట పటిమ దూరం కాలేదని అన్నారు. కాంగ్రెస్‌తో బిఆర్ఎస్‌ను ప్రజలు పోల్చుకుని చూస్తున్నారని, గత పాలనలో ప్రజలు ఒక్కరోజు కూడా కష్టాలు పడలేదన్నారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజలు కాంగ్రెస్‌పై తిరుగబడుతున్నారని అన్నారు. ప్రజాపాలనలో గత సంవత్సరం డిసెంబర్ నెలలో కోటి ఆరు లక్షల మంది దగ్గర దరఖాస్తులు తీసుకోగా, వాటిని బుట్టదాఖలు చేసి మళ్లీ దరఖాస్తులు కోరడంతో కేవలం జిరాక్స్ సెంటర్ల వారు మాత్రమే బాగుపడుతున్నారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, మాజీ ఎంఎల్ఏ సుంకె రవిశంకర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్లు జిందం కళచక్రపాణి, రామతీర్థపు మాధవిరాజు, కౌన్సిలర్లు ఇతరులు పాల్గొన్నారు.

# మెగా కృష్ణారెడ్డి కోసం దావోస్ వెళ్లాలా?

- గోదావరి జలాలు తరలిస్తుంటే ఏం చేస్తున్నారు
- బాబుకు రేవంత్ గురు దక్షిణ చెల్లిస్తున్నారా
- మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, జనవరి 24:** మెగా కృష్ణారెడ్డి కంపెనీతో ఒప్పందానికి దావోస్ వెళ్ళాలా... అంటూ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు చురకలంటించారు. జూబ్లీహిల్స్‌లో రోడ్డుకు అటు వైపు సీఎం రేవంత్ రెడ్డి ఉంటారని.. ఇటు వైపు మెగా కృష్ణారెడ్డి ఉంటారని వివరించారు. దావోస్ టూర్‌కు సీఎం రేవంత్ రెడ్డి దారి ఖర్చులు వృధా చేశారని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే హరీష్ రావు విలేకర్లతో మాట్లాడుతూ.. గోదావరి జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకి అన్యాయం జరుగుతుంటే.. రేవంత్ సర్కార్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ నిప్పులు చెరిగారు. ఏపీని ఆపడం చేతకాకుంటే.. అఖిల పక్షాన్ని తీసుకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సూచించారు. ఈ వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి.. గురదక్షిణ చెల్లించుకొంటున్నట్లు అనుమానం కలుగుతోందని హరీష్ రావు అభిప్రాయపడ్డారు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించుకు పోతుంటే.. రేవంత్ రెడ్డి మౌనంగా ఉండడం వెనుక కారణం ఏమిటని ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నదే నీళ్లు, నిధులు, నియామకాల కోసం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి విషయంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని హరీశ్‌రావు మండిపడ్డారు. గోదావరి నీళ్లను పెన్నాకు తీసుకెళ్లేందుకు ఏపీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది అని హరీశ్‌రావు తెలిపారు. గోదావరి నీళ్లను ఏపీకి తీసుకెళ్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది..? బనకచర్ల ఆపాలని ఏపీకి కనీసం లేఖ కూడా రాయలేదు సీఎం రేవంత్ రెడ్డి. నాలుగు ప్రాజెక్టులకు నీళ్ల కేటాయింపులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాజెక్టులకు అనుమతుల సాధనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బనకచర్లకు నిధుల కోసం చంద్రబాబు కేంద్రానికి లేఖలు రాశారు. చంద్రబాబు లేఖపై కేంద్రంలో దస్త్రం కదులుతోంది. చంద్రబాబు నవంబర్‌లో లేఖ రాస్తే సీఎం రేవంత్ ఏం చేశారు..? బనకచర్లపై ఏపీ ముందుకెళ్తుంటే సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు..? బనకచర్లతో తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుంది. బనకచర్లపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది అని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో సెక్షన్ 3ని సాధించిందే కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని హరీశ్‌రావు తెలిపారు. ఇప్పుడు సెక్షన్ 3పై ఏపీ సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఏపీ సుప్రీంకోర్టుకు వెళ్తే కనీసం కేవియట్ వేయరా..? ప్రభుత్వాన్ని అధికారులు సరిగ్గా మార్గదర్శకత్వం చేయట్లేదు. మంచి అడ్వకేట్లను పెట్టి సెక్షన్ 3 విషయంలో వాదించాలి కదా..? సాగునీటి మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి విఫలమయ్యారు. మేడిగడ్డను పండబెట్టారు.. పాలమూరును పక్కకు పెట్టారు. ఇప్పటికైనా నదీ జలాలపై రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి. అఖిలపక్షం వేస్తే సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఏపీ మాజీ సీఎస్ ఆదిత్యానాథ్‌ను సలహాదారుగా పెట్టుకున్నారు. ఆదిత్యనాథ్ విషయంలో రేవంత్ గురుదక్షిణ చెల్లించారేమో..? తుంగభద్రను గండికొట్టేందుకు ఏపీ, కర్ణాటక యత్నాలు చేస్తున్నాయి. ఏపీ, కర్ణాటక తుంగభద్రకు గండి కొడుతుంటే సీఎం ఏం చేస్తున్నారు..? 2017లో ఏపీ ఇలాంటి ప్రయత్నం చేస్తే గట్టిగా అడ్డుకున్నాం అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

# ముగిసిన గ్రామ సభలు

- నాలుగు పథకాల ప్రారంభానికి సిద్ధం
- రైతుభరోసాకు నిధులు సమీకరణ

**హైదరాబాద్,జనవరి 24:** రాష్ట్రవ్యాప్తంగా నేటి వరకు 16,348 గ్రామ/వార్డు సభలు పూర్తయ్యాయని ప్రభుత్వం ప్రకటించింది. గత నాలుగు రోజులుగా జరిగిన గ్రామ/వార్డు సభలకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ప్రభుత్వం ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించి తమ దరఖాస్తులు అందచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా గ్రామ సభలు 12,861, వార్డు సభలు 3,487 మొత్తం 16,348 నిర్వహించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ గ్రామ సభలలో పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు. ఇకపోతే రైతు భరోసా లెక్క తేలింది. రాష్ట్రవ్యాప్తంగా సాగుకు యోగ్యమైన భూములు 1.49 కోట్ల ఎకరాలు ఉన్నట్టు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. వీటికి సీజన్‌కు ఎకరాకు రూ.6 వేల చొప్పున రైతు భరోసా ఇచ్చేందుకు మొత్తం రూ.8,900 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఈ మేరకు నిధులు విడుదల చేయాలని ఆర్థిక శాఖకు ఇప్పటికే ఆదేశాలు వెళ్లినట్టు తెలిసింది. రైతు భరోసా కోసం ప్రభుత్వం నిధులు రెడీ చేసుకున్నది. ఇప్పటికే రూ.10 వేల కోట్ల మేర సేకరించింది. ఇందులో రైతు భరోసాకు అవసరమైన రూ.8,900 కోట్లు మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ త్వరలోనే ఉత్తర్వులు ఇవ్వనున్నట్టు తెలిసింది. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అయితే ఏకకాలంలో కాకుండా ఎప్పటిలాగే విడతల వారీగా రైతు భరోసాను ప్రభుత్వం జమ చేయనుంది. ఎకరాకు రూ.6 వేల చొప్పున కోటి 49 లక్షల ఎకరాలకు ఇస్తే రూ.8,900 కోట్లు అవుతున్నది. గతంతో పోలిస్తే ఇది దాదాపు రూ.1,500 కోట్లు ఎక్కువ. ఏయే గ్రామాల్లో సాగుకు యోగ్యంకాని భూముల డిజిటల్ బ్లాకింగ్ పూర్తయిందో, ఆ గ్రామాల్లో ఎకరా వరకు భూములున్న రైతులకు ఈ నెల 26న పెట్టుబడి సాయం అందనుంది. ఇలా విడతల వారీగా పూర్తి స్థాయిలో నిధులను 15 రోజుల్లోగా రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. అయితే టీజీబీలో ఏపీజీవీబీ విలీనం నేపథ్యంలో ఆయా బ్యాంకుల్లో ఖాతాలు ఉన్న రైతులకు పెట్టుబడి సాయం జమ చేస్తే టెక్నికల్?సమస్యలు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం గుర్తించింది. ఒకవేళ ఈ నెల 25 కల్లా ఆ బ్యాంకు నుంచి క్లారిటీ వస్తే ఆ మరుసటి రోజు యథావిధిగా నిధులు జమ చేస్తామని, లేదంటే ఆ ఖాతాదారులకు తర్వాత జమ చేస్తామని ఉన్నతాధికారులు వెల్లడించారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రాళ్లు, రప్పలు, కొండలు, వెంచర్లు, హైవేలు, ఇరిగేషన్, ఇతర ప్రభుత్వ అవసరాల కోసం తీసుకున్న భూముల లెక్క తేల్చారు. ఇలాంటివి 3 లక్షల ఎకరాలకు పైగా ఉన్నట్టు గుర్తించారు. గ్రామ సభలు నిర్వహించి, ఆ భూముల సర్వే నెంబర్లను ఆన్‌లైన్‌లో బ్లాక్‌చేస్తున్నారు.



## 23 ఏకలవ్య విద్యాలయాల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్

**ఫిబ్రవరి 16వ తేదీలోగా ఆన్‌లైన్ చేసుకోవాలి**

**హైదరాబాద్, జనవరి 24 :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 23 ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరో తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడింది. వీటిల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఉచిత వసతి, భోజనం, విద్య అందిస్తారు. ఇంగ్లిస్ మీడియంలో సీబీఎస్ఈ సిలబస్‌తో విద్యాబోధన చేస్తారు. గిరిజన, ఆదివాసి గిరిజన, సంచార గిరిజన, పాక్షిక సంచార గిరిజన, డీనోటిఫైడ్ ట్రైబ్ కేటగిరీలకు చెందిన విద్యార్థులకు వీటిల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఫిబ్రవరి 16, 2025వ తేదీలోగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్ష ద్వారా వీటిల్లో అడ్మిషన్లు ఇస్తారు. తెలంగాణ ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశాలు పొందే విద్యార్థులకు ఈఎంఆర్ఎస్ సెలెక్షన్ టెస్ట్ (ఈఎంఆర్ఎస్ఎస్‌టీ)- 2025 ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. మార్చి 16వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుంది. రాష్ట్రంలోని ప్రతి ఏకలవ్య ఆదర్శ గురుకుల స్కూల్‌లో ఆరో తరతగతిలో 60 సీట్ల చొప్పున ఉంటాయి. ఇలా మొత్తం 23 విద్యాలయాల్లో 1,380 వరకు సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో 690 బాలురు, 690 బాలికలకు సీట్లు కేటాయిస్తారు. ఏకలవ్య గురుకులాల్లో ఆరో తరతగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తప్పనిసరిగా 2023-24 లేదా 2024-25 విద్యాసంవత్సరంలో ఏదైనా ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన స్కూల్‌లో 5వ తరగతి చదివి లేదా చదువుతూ ఉండాలి. ఇంటివద్ద ఐదో తరగతి చదివిన విద్యార్థులు కూడా అర్హులే. అలాగే విద్యార్థి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.లక్షన్నరకు మించకూడదు. విద్యార్థుల వయసు మార్చి 31, 2025 నాటికి 10 నుంచి 13 ఏళ్ల మధ్య ఉండాలి. అంటే మార్చి 31, 2012 నుంచి మార్చి 31, 2015 మధ్య జన్మించి ఉండాలి. రాత పరీక్షలో వచ్చిన ర్యాంకు, రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఆరో తరగతిలో ప్రవేశాలకు నిర్వహించే ఎంట్రన్స్ టెస్ట్ మొత్తం 100 మార్కులకు ఉంటుంది. మెంటల్ ఎబిలిటీలో 50 ప్రశ్నలు, అరిథ్‌మెటిక్‌లో 25 ప్రశ్నలు, తెలుగు, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 25 ప్రశ్నల చొప్పున అడుగుతారు. తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో పరీక్ష నిర్వహిస్తారు. ఆసక్తి కలిగిన వారు ఫిబ్రవరి 16, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద ప్రతి ఒక్కరూ రూ.100 చెల్లించాలి. మార్చి 16వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుంది. మార్చి 31, 2025న ఫలితాలు వెల్లడిస్తారు. మొదటి దశ ప్రవేశాలు మార్చి 31, 2025 నుంచి ప్రారంభమవుతాయి.

# కేంద్రమంత్రి పర్యటనలో పొంగులేటి ఆగ్రహం

**కలెక్టర్, ఎస్పీల తీరుపై మండిపడ్డ మంత్రి**



కరీంనగర్, జనవరి 24: కేంద్రమంత్రి పర్యటనలో అధికారుల తీరుపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కరీంనగర్ మండిపడ్డారు. కలెక్టర్ ,ఎస్పీ ఎక్కడ అంటూ ప్రశ్నించారు. మహిళా కలెక్టర్ అని కూడా చూడకుండా.. ఆమెను కేంద్ర మంత్రుల ముందు అవమానించేలా మాట్లాడారు. కామన్ సెన్స్ ఉందా లేదా అంటూ కలెక్టర్ పమేలా సత్పతిపై నోరు పారేసుకున్నారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. దీంతో కలెక్టర్ అవమానంగా ఫీలై, కార్యక్రమం ముగిసే వరకూ ముభావంగా ఉన్నారు. రీంనగర్‌లో కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్, హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ శుక్రవారం ఉదయం పర్యటించారు. ఈ పర్యటనలో మంత్రి పొంగులేటి.. కలెక్టర్ పమేలా సత్పతిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వాట్ ఆర్ యూ డూయింగ్.. వాట్ ఈజ్ దిస్ నాన్ సెన్స్ అంటూ తీవ్రంగా ఆగ్రహించారు. అసలు కామన్ సెన్స్ ఉందా..? అని కలెక్టర్ ముఖం చూస్తూ సీరియస్ అయ్యారు. ఎస్పీ ఎక్కడ అంటూ ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కలగజేసుకుని.. కనీసం ఏసీపీ కూడా లేరని అన్నారు. కలెక్టర్‌పై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నోరు పారేసుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# బంగారం 83 వేలు

**న్యూఢిల్లీ, జనవరి 24:** బంగారం ధర మరోమారు అందనంతంగా అమాంతంగా మరింత పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో దీనికి భారీగా డిమాండ్ ఏర్పడింది. దీంతో దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల పసిడి ధర రూ.83 వేలు దాటింది. ఈ మార్కు దాటడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. 99.9 స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల పసిడి రూ.200 పెరిగి రూ.83,100కి చేరుకున్నట్లు ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం కూడా రూ.200 పెరిగి రూ.82,700కి చేరినట్లు అసోసియేషన్ పేర్కొంది. అటు వెండి సైతం కిలోకు రూ.500 మేర పెరిగింది. క్రితం ట్రేడింగ్‌లో రూ.93,500గా ఉన్న వెండి కిలో తాజాగా రూ.94 వేల మార్కుకు చేరుకుంది. అంతర్జాతీయ విపణిలో బంగారం ఔన్సు 2780 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి 31.32 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన ట్రంప్ టారిఫ్‌ల విషయంలో ఎలా వ్యవహరిస్తారనే అంశంపై ఇంకా అనిశ్చితి కొనసాగుతోంది. ఎన్నికల వేళ ప్రపంచ ఆర్థికంపై ప్రభావం చూపేలా వ్యాఖ్యలు చేసిన ట్రంప్.. ఇతర అంశాల్లోనూ మున్ముందు ఎలా వ్యవహరిస్తారనే దానిపైనా ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సురక్షిత పెట్టుబడి సాధనంగా పసిడిని భావిస్తుండడంతో దీనికి డిమాండ్ పెరుగుతోందని యాక్సిస్ సెక్యూరిటీస్‌లో రీసెర్చ్ అనలిస్ట్ దేవేయ గగలానీ అభిప్రాయపడ్డారు.

# టీడీఎస్ పథకం రద్దు పిటిషన్ తిరస్కరించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జనవరి 24:** ఆదాయపు పన్ను చట్టం కింద పన్ను వసూలుకు అనుసరిస్తున్న టీడీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఓ వ్యక్తి సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనివల్ల ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని తన వ్యాజ్యంలో పేర్కొన్నారు. అయితే, ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. దిల్లీ హైకోర్టును ఆశ్రయించాలంటూ పిటిషనర్‌కు సూచించింది. ప్రతిచోటా అనుసరిస్తున్న టీడీఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఆయన తరఫున మరో లాయర్ అశ్వినీ దూబే ఈ వ్యాజ్యాన్ని వేశారు. టీడీఎస్ విధానం సమానత్వపు హక్కుతో పాటు అనేక ప్రాథమిక హక్కుల్ని ఉల్లంఘిస్తోందని పేర్కొన్నారు. ఎలాగైనా దీన్ని రద్దు చేయాలని కోరారు. దీనిపై వాదనలు విన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌ల సారథ్యంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. లోపభూయిష్టంగా ఉన్న ఈ వ్యాజ్యాన్ని తాము విచారణకు స్వీకరించలేమని పేర్కొంది. టీడీఎస్ విధానం అన్ని దేశాల్లోనూ అమలవుతోందని గుర్తు చేసింది. కావాలంటే దిల్లీ హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు ధర్మాసనం సూచించింది.

# దిల్‌రాజు ఇంట్లో ముగిసిన సోదాలు

**హైదరాబాద్,జనవరి 24 :** టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఇంట్లో ఐటీ సోదాలు ముగిశాయి. నాలుగు రోజుల పాటు దిల్ రాజు నివాసంలో సుదీర్ఘంగా తనిఖీలు చేసిన ఐటీ అధికారులు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ఐటీ సోదాలు ముగిసిన తర్వాత దిల్‌రాజును శ్రీనగర్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కార్యాలయానికి తరలించారు. దిల్ రాజు ప్రొడక్షన్స్ కార్యాలయాల్లోనూ సోదాలు నిర్వహిస్తున్నారు. రెండేళ్లుగా నిర్మించిన చిత్రాల వ్యయం, ఆదాయాలపై ఆరా తీస్తున్నారు. నాలుగు రోజుల పాటు జరిగిన ఐటీ సోదాల్లో కీలక అంశాలను గుర్తించారు. వచ్చిన లాభాలకు కట్టిన ట్యాక్స్‌కు వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. అలాగే సంక్రాంతికి వచ్చిన సినిమాల కలెక్షన్లపై ఐటీ అధికారులు ఫోకస్ పెట్టారు. దిల్‌రాజు ఇంట్లో కీలక పత్రాలను ఐటీ అధికారులు సీజ్ చేశారు. దిల్‌రాజు కార్యాలయంలో కూడా ముఖ్యమైన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం లీగల్ ఫార్మల్టీస్‌ను ఐటీ పూర్తి చేస్తోంది. దిల్ రాజ్ ఇళ్లు, కార్యాలయంతో పాటు కూతురు హన్సితా రెడ్డి ఇంట్లో సీజ్ అయిన పత్రాలను అధికారులు వెరిఫై చేస్తున్నారు. అలాగే టాలీవుడ్‌కు చెందిన పలువురు సినీ నిర్మాతల ఇళ్లు, కార్యాలయాల్లో వరుసగా నాలుగు రోజుల పాటు ఐటీ సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. సోదాల్లో భాగంగా కీలక అంశాలను గుర్తించింది ఐటీ. భారీగా నిధులు తరలించినట్లు అధికారులు ఓ అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. కీలక డాక్యుమెంట్లను సీజ్ చేసింది.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

# గజం రూ.1.85 లక్షలు..





## నిరంకుశ విధానాలను మొగ్గలోనే తుంచేయాలి!

ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసి కనీసం 8 గంటల పని కాలాన్ని సాధించి మేడే జరుపుకుంటున్న వేళ ఇటీవల అందుకు భిన్నంగా కొందరు కార్పోరేట్లు చేస్తున్న వ్యాఖ్యలు దీనిని అవహేళన చేసేలా ఉన్నాయి. అంతెందుకు ఉద్యోగులను పని యంత్రాలుగా భావిస్తున్నారు. నిరంతరం ఊడిగం చేసేలా..ఇల్లూ వాకిలి వదిలేసి పనికే పరిమితం కావాలన్న వీరి నిరంకుశ ఆలోచన విధానాలను ఆదిలోను తుంచేయాలి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జరుగబో తున్న వేళ విపక్షాలు ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించాలి. పనిచేసే ఉ ద్యోగులకు ఉద్యోగ భద్రతల లేకుండా, జీవితంలో ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో తెలియ కుండా చేస్తున్నారు. నిజానికి ఈ సమయంలో అయినా ఇక ఉద్యోగాలకు భద్రత కల్పించేలా, పనిగంటలు నిర్దేశించేలా కఠిన చర్యలకు ప్రభుత్వాలు ఉ పక్రమించాలి. నిజానికి పనిచేసే ప్రదేశంలో మంచి వాతావరణం ఉంటే చెప్పకుం డానే ఉద్యోగులు శ్రమిస్తుంటారు. ఇక అసలు విషయానికి వస్తే.. వారానికి 90పని గంటలు ఉండాలంటూ ఎల్అండ్టి ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రమణ్యన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఆయన దుర్మార్గపు వర్గ స్వభావాన్ని బట్టబయలు చేసాయి. 'ఇంట్లో కూర్చుని ఏం చేస్తారు? భార్యను ఎంతసేపు తదేకంగా చూస్తూ కూర్చుంటారు? ఆదివారం పూట కూడా పనిచేయించలేక పోతున్నందుకు బాధపడుతున్నాను' అని అయన అన్నారు. కొన్నాళ్ల క్రితం ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి కూడా ఇటువంటి వ్యాఖ్యలే చేసిన విషయం తెలిసిందే. వారానికి 70గంటలు పనిచేయాలని నారా యణమూర్తి అప్పట్లో చెప్పారు. ఇప్పుడు సుబ్రమణ్యన్ మరో 20 గంటలు అదనంగా కలిపి 90 గంటలు వారానికి పనిచేసి తీరాలంటున్నారు. అలా చేస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన చెబుతున్నారు. ఈ వ్యాఖ్యలపై కార్మికలోకం సహజంగానే ఆగ్రహిస్తోంది. ఇది పారిశ్రామిక విప్లవం తొలినాళ్లలో కనిపించిన బానిస మనస్తత్వానికి నిదర్శనం. దీనిని ఆదిలోనే అరికట్టాలి. కేంద్రం దీనిపై ఎలాంటి స్పందనా చూపలేదు.అందుకే విపక్షాలు పార్లమెంట్ సమావేశాల్లో దీనిని ప్రస్తావించి, ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారి మనస్తత్వాన్ని ఎండగట్టాలి. అవసర మైతే కార్మిక చట్టాలను బలోపేతం చేసేందుకు పూనుకోవాలి. పనిదినాలు, సెలవు లు, కార్మిక చట్టాలు చట్టుబండలు అవుతున్న వేళ వీరు ఇలా రెచ్చిపోతున్నా రు. ఓ రకంగా చెప్పాలంటే ఉద్యోగులను యంత్రాలుగా చూస్తున్నారు. భారతీయ కార్మికుల రక్త, మాంసాలను దోచుకోవడానికి పోటీ పడుతున్నారన్న భావన కలు గుతోంది. ఇలాంటి వారిని నిగ్గదీయాలి. ఇదే సమయంలో కార్మిక చట్టాలను సక్ర మంగా అమలు చేస్తున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఐటి ఉద్యోగులే కాకుండా చిన్నాచితక కంపెనీలు, రియల్ ఎస్టేట్లో పనిచేస్తున్న దినసరి కూలీలు ఇప్పటికే వెట్టి చాకిరీ చేస్తున్నారు. ఇలాంటి వారి గురించి ఆరా తీయాలి. కార్పొరేట్ ప్రపంచంలో కూడా సుబ్రమణ్యన్ వ్యాఖ్యలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతుండ టం గమనార్హం. హర్ష్ వర్ధన్ గోయెంకా, ఆనంద్ మహీంద్ర తదితరులు ఆ వ్యాఖ్య లలోని హేతుబద్ధతను తప్పు పట్టారు. కార్పొరేట్-మతశక్తుల కూటమిగా కేంద్రం లో కొనసాగుతున్న ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా పనిగంటలను పెంచేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా లేబర్కోడ్లను రూపొందిం చింది. ప్రస్తుతమున్న గరిష్ట పనివేళలను మార్చడానికి ఆ కోడ్లలో ప్రతిపాదిం చింది. కార్మిక సంఘాల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో లేబర్ కోడ్లను ఇంకా నోటి÷ చేయలేదు. మరోవైపు వివిధ రాష్ట్రాల్లో ఉన్న కొన్ని బిజెపి ప్రభుత్వాలు కూడా పనిగంటలు పెంచేందుకు చట్టాలు తీసుకు రావడానికి చేస్తున్న ప్రయత్నాలను కార్మిక సంఘాలు అడ్డుకుంటున్నాయి. ఉత్పత్తిని పెంచడానికి, ఆర్థిక వృద్ధిని సాధించడానికి కార్మికులు ఎక్కువ గంటలు పని చేయాలని కొన్ని కార్పొరేట్ శక్తుల మాదిరిగానే ప్రభుత్వాలు కోరుకుంటుండటం గమనార్హం.

ఇది కార్మికుల రక్తమాంసాలతో కార్పొరేట్లకు లాభాలను వండి, వడ్డించే దుర్మార్గ చర్య! పనిగంటలు పెంచితే కార్మికులు గుండెపోటుతో మ-రణించే అవకాశం ఉందంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన హెచ్చరిక ఈ సందర్భంగా గర్తించాలి. నిజానికి మనిషి పనిచేయడానికి కొన్ని గంటలు మాత్రమే అవకాశం ఉంటుంది. ఆ తరవాత విశ్రాంతి కూడా అంతే ముఖ్యం. కొంత ఉ ల్లాసం కూడా అవసరం. అలా చేయలేకపోతే మనిషి శరీరం పనిచేయదు. మెదడు ఆలోచించదు. మొద్దుబారి పోతుంది. నిజానికి దేశాభివృద్ధికి ఆటకం కలిగిస్తున్న అంశాలేమిటి? ప్రస్తుత సంవత్సరం జిడిపి 6.4 శాతానికి తగ్గుతుందని, నాలుగేళ్లలో ఈ స్థాయి పతనం ఎప్పుడూ లేదని జాతీయ గణాంకాల సంస్థ తెలిపింది. ప్రజల వద్ద కొనేందుకు డబ్బు లేకపోవడంతో దేశీయ మార్కెట్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కుంటున్న ఫలితమిది. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న వారి వాస్తవ ఆదాయంలోఎటువంటి పెరుగుదల లేదు. దానికి తోడు ద్రవ్యోల్బణం వెంటాడుతోంది. నిరుద్యోగం ఏటికేడాది పెరుగుతూనే ఉంది. పెద్దనోట్ల రద్దు, జిఎస్టి ప్రభావాలు మార్కెట్ను వెంటాడుతూనే ఉన్నాయి. మరోవైపు కేంద్ర ప్రభుత్వం సామాజిక సంక్షేమ వ్యయాన్ని తగ్గిస్తోంది. రైతుల పంటలకు కనీస మద్దతు ధర లభించడంలేదు. ఉ పాధిహామీ నిధుల్లోనూ కేంద్రం కోత పెట్టింది. కార్మికులు శ్రమించి అధికోత్పత్తి చేసినా మార్కెట్లలో కొనే నాధుడు లేని పరిస్థితి నెలకొంది. ఈ అస్తవ్యస్థ విధానాలు మారాలి. సరైన విశ్రాంతి, వినోదంతోనే కార్మికలోకం అసాధ్యమైన విజయాలను సైతం సుసాధ్యం చేస్తుందన్న నిజాన్ని పాలకవర్గాలు గుర్తించాలి. ఎనిమిది గంటల పని హక్కును పోరాడి సాధించుకున్న కార్మికవర్గం మళ్లీ అలాంటి పోరాటాలు చేసైనా దానిని నిలబెట్టుకోవాల్సిన అవసరాన్ని తాజా ఘటనలు గుర్తు చేస్తున్నాయి. ఈ క్రమంలో కేంద్రం ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలి. మనుషులను బానిసలుగా భావించే వర్గాలను గుర్తించి చీల్చి చెండాడాలి.

- కూకట్పల్లి ప్లాట్ల వేలంలో భారీగా ధర
- ప్లాట్ల వేలం అడ్డుకుటామన్న ఎమ్మెల్యే గృహనిర్బంధం



**హైదరాబాద్, జనవరి 24:** కూకట్పల్లి హౌజింగ్ బోర్డు స్థలాలకు భారీ ధర పలికింది. సర్కార్కు భారీగా ఆదాయం సమకూరింది. కూకట్పల్లి హౌసింగ్ బోర్డు పశ్చిమ డివిజన్ పరిధిలోని ఖాళీ ప్లాట్ల వేలంపాట శుక్రవారం సాయంత్రం ముగిసింది. చదరపు గజం ధర అత్యధికంగా రూ.1.85 లక్షలు.. అత్యల్పంగా రూ.1.50 లక్షలు పలికింది. కేపీహెచ్బీ పరిధిలోని 24 స్థలాల్లో 23 స్థలాలకు వేలంపాట పక్రియ పూర్తయినట్టు అధికారులు తెలిపారు. ఇదిలావుంటే కేపీహెచ్బీ పరిధిలోని ఖాళీ ప్లాట్ల వేలం పాట వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. కేపీహెచ్బీ ఫేజ్-15 కాలనీ వాసులు దాఖలు చేసిన పిటిషన్పై న్యాయమూర్తి జస్టిస్ టి.వినోద్ కుమార్ విచారణ చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. 54.29 ఎకరాల స్థలంలో లేఅవుట్ ఉందని.. అందులో 10శాతం గ్రీనరీ కోసం వదిలేయాలి కదా అని వాదనల సందర్భంగా కోర్టు ప్రశ్నించింది. గ్రీనరీ కోసం కేటాయించిన స్థలాన్ని కూడా ప్లాట్లుగా విక్రయిస్తున్నారా? అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. 10 శాతం ఖాళీ స్థలాన్ని ఇప్పటికే జీహెచ్ఎంసీకి అప్పగించామని ఏజీ కోర్టుకు తెలిపారు. కేపీహెచ్బీ.. ఆసియాలోనే అతిపెద్దది, పాత లేఅవుట్ కదా అని న్యాయమూర్తి ప్రశ్నించారు. లేఅవుట్లో అక్కడక్కడా మిగిలిన ప్లాట్లను మాత్రమే వేలం వేస్తున్నట్లు ఏజీ తెలిపారు. అయితే, కేవలం 30 గజాల స్థలాన్ని ఎందుకు వేలం వేస్తున్నారని.. అది వ్యాపార అవసరాలకే ఉపయోగపడుతుంది కదా అని ఏజీని ప్రశ్నించింది. లేఅవుట్లో గ్రీనరీ కోసం కేటాయించిన 10శాతం భూమి వివరాలు ఇవ్వాలని ఏజీని ఆదేశించింది. తుది కేటాయింపులు చేయకూడదనే షరతుతో వేలంపాట కొనసాగించవచ్చని కోర్టు తెలిపింది. పిటిషన్పై తదుపరి విచారణను ధర్మాసనం వచ్చే గురువారానికి వాయిదా వేసింది. కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ భూముల వేలం వివాదాస్పదంగా మారింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కేపీహెచ్బీ భూములు వేలం కొనసాగుతోంది. రోడ్డు విస్తరణలో కోల్పోయే ప్లాట్లను ప్రజలకు అమ్మి మోసం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాస్టర్ ప్లాన్లు పరిగణలోకి తీసుకోకుండా ప్లాట్లను అమ్మడంతో ప్రజలు నష్టపోతారంటూ ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో భూముల వేలాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చిన స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. హౌసింగ్ స్థలాల వేలంలో భాగంగా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఎమ్మెల్యే నివాసం వద్ద పోలీసులు మోహరించారు. పోలీసుల తీరుపై ఎమ్మెల్యే అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భూముల వేలాన్ని అడ్డుకుని తీరుతామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. దీంతో ముందస్తు చర్యల్లో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. కూకట్పల్లి హౌసింగ్ బోర్డులో మొత్తం 28 ప్లాట్లను హౌసింగ్ బోర్డ్ అధికారులు వేలం వేసారు. భారీ పోలీసుల బందోబస్తు నడుమ భూముల వేలం కొనసాగింది. కాగా.. కేపీహెచ్బీలో భూముల వేలాన్ని జనసేన నేతలు కూడా అడ్డుకునేందుకు ప్రయత్నించారు. వేలం ప్రాంగణానికి వచ్చిన జనసేన నేతలను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. దీంతో పోలీసులకు, జనసేన నేతలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. నేతల ఆందోళన నేపథ్యంలో హౌసింగ్ భూముల వేలం వద్ద గందరగోళ పరిస్థితి నెలకొంది. ÷ూగా.. కూకట్పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ పరిధిలో మిగిలిన ప్లాట్లను వేలం వేయనున్నట్లు గృహ నిర్మాణ శాఖ కమిషనర్, బోర్డు వైస్ చైర్మన్ వి.పి.గౌతమ్ ఓ ప్రకటనలో తెలియజేశారు. గృహ నిర్మాణ పథకాల అమలుకు వీలు కాని చిన్నచిన్న విస్తీర్ణం కలిగిన ఎ÷-లాట్లను, గృహాల మధ్య అక్కడక్కడ మిగిలిపోయిన ఎ÷-లాట్లనే వేలం వేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే హౌసింగ్ బోర్డు పరిధిలో ఉన్న 700 ఎకరాల భూములు అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకున్నామని గౌతమ్ ఈ సందర్భంగా వెల్లడించారు.

## ఫిలింనగర్లో సంవిధాన్ గౌరవ్ దివాస్



**ప్రజానావ, ఖైరతాబాద్:** జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ జ్ఞానీ జల్ సింగ్ నగర్లో శుక్రవారం బీజేపీ 'సంవిధాన్ గౌరవ్ దివాస్' కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాడిగారి భోజిరెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోడీ పిలుపుమేరకు 'సంవిధాన్ గౌరవ దివాస్' కార్యక్రమం నిర్వహించి భారత రాజ్యాంగం రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్ను స్మరించుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అంబేద్కర్ను ఎంత అవమానకరంగా కించపరిచిందో ఈ సందర్భంగా గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీకి భారత రాజ్యాంగాన్ని, అంబేద్కర్ పేరుని ఉచ్చరించే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షుడు ముద్దంగుల శ్రీనివాస్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మహిళా మోర్చా కార్యవర్గ సభ్యులు బొట్టు కళ్యాణి, ఖైరతాబాద్ అసెంబ్లీ బీజేవైఎం కో-కన్వీనర్ దండుగుల శేఖర్, డివిజన్ ఉపాధ్యక్షుడు బోయ రామాంజనేయులు, వుట్ల శశిశేఖర్, బీజేపీ సీనియర్ నాయకులు బాలిశ్వర్, మల్లికార్జున్ గౌడ్, గణేష్ యాదవ్, గురుబ్రహ్మ గౌడ్, వలిశెట్టి రాంబాబు, మంతినేని రాంబాబు, హనుమంతు ముదిరాజు, రాజు, దండుగుల మారెమ్మ, లక్ష్మక్క, సుజాత, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## 7న 'వెయ్యి గొంతులు.. లక్ష డప్పులు'



**ప్రజానావ, ఖైరతాబాద్:** ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు 'వెయ్యి గొంతులు.. లక్ష డప్పుల' కళాకారుల ప్రదర్శన వచ్చే నెల 7న నిర్వహించనున్నట్లు ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు వీఎస్ రాజు మాదిగ, హైదరాబాద్ జిల్లా ఎంఎస్పీ అధ్యక్షుడు టీవీ నరసింహ మాదిగ, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపల్లి శివకుమార్ మాదిగ, జూబ్లీహిల్స్ ఇన్చార్జి, ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి బులిగిద్ద కుమార్ మాదిగ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఖైరతాబాద్లోని ఇంద్రానగర్ బస్తీలో మాట్లాడుతూ వెయ్యి గొంతులు.. లక్ష డప్పుల కార్యక్రమానికి మాదిగ కులబాంధవులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షుడు ఏడేలా నర్సింగ్రావు మాదిగ, ప్రధాన కార్యదర్శి మిద్దె శివ శంకర్, డివిజన్ నాయకులు సురాసి ప్రసాద్ మాదిగ, గణేశ్, కృష్ణ, సూరజ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## భూమి రిజిస్ట్రేషన్ చేయాలని బెదిరింపు

### రౌడీషీటర్, విలేఖరి అరెస్టు, రిమాండ్

**ప్రజానావ, వేములవాడ:** భూమి పత్రాలు లాక్కోవడమే కాకుండా తమ పేరిట రిజిస్ట్రేషన్ చేయకుంటే చంపుతామని బెదిరించిన రౌడీషీటర్, విలేఖరిని అరె-స్టు చేసి రిమాండ్కు తరలించినట్లు వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ శు క్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం.. వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామానికి చెందిన రౌడీషీటర్ కదారి తిరుపతి, బోయినపల్లి మండలం కోరెం గ్రామానికి చెందిన విలేఖరి రోమాల రవి బోయిన్పల్లికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి హోటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న వ్యక్తిని బెదిరించారు. శ్రీనివాస్ కూతురు వివాహం నిశ్చయమైనందున అతడికి డబ్బు అవసరమై తన ఇంటి అమ్మకం గురించి బోయిన్పల్లి మండల విలేకరి అయిన రవిని సంప్రదించాడు. ఇల్లు అమ్మడంలో సహాయపడమని కోరగా రవి వేములవాడకు చెందిన కదారి తిరుపతి అనే రౌడీషీటర్ ని తీసుకొచ్చి శ్రీనివాస్ కి పరిచయం చేశాడు. నీ ఇల్లు కొంటాడని చెప్పి రూ.77 లక్షలకు ధర మాట్లాడి, భయానాగా రూ.50వేలు ఇచ్చి ఒక ఒప్పంద పత్రాన్ని తయారు చేశారు. అందులో శ్రీనివాస్ భార్య లక్ష్మి ఇల్లు రూ.77 లక్షలకు అమ్మినట్టు కదారి తిరుపతి స్నేహితుడైన చొప్పరి శివ కొంటున్నట్టుగా రాసి దురుద్దేశపూర్వకంగా కేవలం రూ.20 లక్షలు చెల్లించిన తర్వాత రిజిస్ట్రేషన్ చేసే విధంగా తప్పుడు ఒప్పంద పత్రాన్ని రాశారు. మిగతా రూ.57 లక్షల ప్రస్తావన ఒప్పంద పత్రంలో రాయకుండా జాగ్రత్తపడ్డారు. రిజిస్ట్రేషన్ కోసం ఇల్లు పత్రాలని శ్రీనివాస్ ని అడగ్గా అవి బ్యాంకు తాకట్టులో ఉన్నాయని తెలిపాడు. శ్రీనివాస్ అకౌంట్ కు రూ.3.50లక్షలు ఒకసారి, రూ.2.80 లక్షలు మరోసారి అకౌంట్కి పంపాడు. అందులో నుంచి లోన్ కోసం రూ.2లక్షలు కట్టి బ్యాంకు పత్రాలను విడిపించుకుని మిగతా డబ్బులను డ్రా చేయించుకొని ఆ డబ్బులను తిరుపతి తీసుకున్నాడు.

### ఈ నెల 10న స్లాట్ బుకింగ్..

జనవరి 10న స్లాట్ బుకింగ్ చేయించుకొని శ్రీనివాస్, అతని భార్య లక్ష్మిని వేములవాడ పిలిపించి రిజిస్ట్రేషన్ కి సంతకాలు పెట్టమన్నారు. దీంతో ఖంగుతున్న వారు మిగతా రూ.57లక్షలు ఒప్పంద పత్రంలో రాయలేదు కదా ఇవన్నీ లేకుండానే రిజిస్ట్రేషన్ కి సంతకం పెట్టమంటున్నారు ఏంటి అని నిలదీశారు. అప్పటికే అనుమానం వచ్చి శ్రీనివాస్ ఇంటి దగ్గర అర్జెంటు పని ఉందని చెప్పి ఇంటికి వెళ్లిపోయాడు. ఆ తర్వాత రౌడీ షీటర్ కదారి తిరుపతి శ్రీనివాస్ ఇంటికి వెళ్లి నేను చెప్పినట్టు డాక్యుమెంట్లు ఇచ్చి రిజిస్ట్రేషన్ కి సంతకాలు పెట్టకపోతే నిన్ను, నీ కుటుంబం మొత్తాన్ని చంపేస్తా అని శ్రీనివాస్ను బెదిరించి ఇంటి ఒరిజినల్ డాక్యుమెంట్స్ తీసుకెళ్లాడు. ఆ తర్వాత శ్రీనివాస్ విలేఖరి రవి దగ్గరికి వెళ్లి తిరుపతి నీ స్నేహితుడు అంటే ఇల్లు అమ్ముతనన్నాను కదా డబ్బులు ఇవ్వకుండానే ఇలా బెదిరిస్తున్నాడు ఏంటి అని నిలదీయగా, రవి అతని గురించి నీకు తెలుసు కదా. అతను అనుకు న్నాడంటే ఏదైనా చేస్తాడని రిజిస్ట్రేషన్ కి సంతకం పెట్టాలని బెదిరించాడు. దీంతో శ్రీనివాస్ పోలీసులను ఆశ్రయించి రక్షణ కోరగా బోయినపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. కదారి తిరుపతి, రిపోర్టర్ రవి లను పట్టుకుని వారి నుంచి భూమి పత్రాలు, శ్రీనివాస్ దగ్గర తీసుకున్న మూడు చెక్కుల్లో నుంచి ఒక చెక్కు, ఒప్పంద పత్రాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేసి రిమాండ్ కు తరలించినట్లు వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
శనివారం
25 జనవరి 2025


# మాయమాటలతో ప్రభుత్వం కాలయాపన

- స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలి
- బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు



**ప్రజానావ, కోనరావుపేట:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెబుతూ కాలయాపన చేస్తూ పబ్బం గడుపుతుందని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు విమర్శించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల కార్యాలయాన్ని ఆ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ఫ్యాక్స్ చైర్మన్లు సంకినేని రామ్మోహన్ రావు, బండ నరసయ్య, నాయకులు రాఘవరెడ్డి, చంద్రయ్య గౌడ్, గోపు పర్శరాములు, గోగు ప్రతాపరెడ్డి, గంగసాని రమణారెడ్డి, చీటి సంధ్యారాణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ఆసుపత్రిని సందర్శించిన కేంద్ర బృందం




**ప్రజానావ, వేములవాడ:** పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ కి చెందిన కేంద్ర వైద్య బృందం శుక్రవారం వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిని సందర్శించి అక్కడ అందుతున్న వివిధ రకాల సేవలు, పలు రికార్డులను పరిశీలించింది. అందుతున్న సేవల పట్ల బృందం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డా.ఫ్రాన్సిస్ జేవియర, డా. డాంగ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. పెంచలయ్య, డా.సుభాషిణి, నర్సింగ్ సూపరింటెండెంట్లు అంజమ్మ, సుందరి, సంజీత, నాగరాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# హామీలు, సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలి

### హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ ఆందోళన

**ప్రజానావ, హుస్నాబాద్:** ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు, సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. గతేడాది ప్రజా పాలన సభల్లో తీసుకున్న దరఖాస్తుల సమాచారాన్ని నమోదు చేయకుండా, ఇప్పుడు మళ్లీ గ్రామసభలు పెట్టి అర్హుల పేర్లు లేవని అనడం ఏంటని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజల పక్షాన పోరాడితే తమ పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. జాబితాలో తమ పేర్లు లేవని ప్రజలు ప్రభుత్వాన్ని, అధికారులను నిలదీసి అడుగుతున్నారని, ఇచ్చిన హామీ మేరకు జనవరి 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ



కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్ పాషా, నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ బొజ్జ హరీశ్, నాయకులు అయిలేని శంకర్ రెడ్డి, పూదరి రవీందర్, థామస్ భూక్యా రాజు నాయక్, కందుకూరి సతీశ్, జేరిపోతుల లక్ష్మన్, వేస్లీ నాయక్, రమేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆరోపణలు మాని సలహాలివ్వాలి

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్

**ప్రజానావ, బెజ్జంకి:** ప్రతిపక్షం ప్రభుత్వంపై చేస్తున్న తప్పుడు ఆరోపణలు మాని సలహాలివ్వాలని బ్లాక్ కాంగ్రెస్ బెజ్జంకి మండల అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గ్రామసభల్లో పొంతనలేని వ్యాఖ్యలు చేసి పత్రిక ప్రకటనల కోసంపాకులు ప్రయత్నించడం తగదని హితవు పలికారు. అనంతరం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని వారికి నిరసన తెలిపే హక్కు లేదన్నారు. ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేయడం లేదని ఆ పార్టీకి చెందిన న్యూస్ ఛానల్, పత్రికల్లో తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ నాయకులు సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి, దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ వంటి పథకాల్లో ఎంత కమీషన్ పొందారో తమకు తెలుసు అన్నారు. 2014, 2018 మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చని వారు, హామీల గురించి మాట్లాడే హక్కు లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాసరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మచ్చ కుమార్, బోనాల మల్లేశం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుమార్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు జాంగిర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొంకటి రాములు, బెజ్జంకి మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బండిపెల్లి రాజు, రాజమహేందర్, ఐలేని మహేందర్ రెడ్డి, ఇస్కిల్లా ఐలయ్య, బోనగం శంకర్, కొమ్మర తిరుపతిరెడ్డి, బోనగిరి ప్రసాద్, తాళ్ల ప్రసాద్, కుసుంబ రాములు, ఉత్కం అశోక్, తిరుపతి, ఓరుగంటి రాజు, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కుంట హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు దేశానికి గర్వకారణం

### బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్



**ప్రజానావ, హుస్నాబాద్:** కోహెడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర బాలల హక్కుల ప్రజా వేదిక ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముదుగంటి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్‌ను బాలికలతో కలిసి ఆవిష్కచారు. సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆడపిల్లలు సమాజానికి మణిహారాలని పేర్కొన్నారు. ఆడపిల్లలు 'పుట్టనిద్దాం.. బతకనిద్దాం.. చదవనిద్దాం.. ఎదగనిద్దాం' అని పిలుపునిచ్చారు. ఆడపిల్లలు దేశాన్ని గర్వకారణం అని పేర్కొన్నారు. బాలికలు రానున్న రోజుల్లో తల్లిదండ్రుల కలలు నిజం చేసేందుకు ఉన్నతమైన వ్యక్తులుగా తయారు కావాలని ఆయన ఆకాంక్షించారు. బాల కార్మికుల నిర్మూలన కోసం రాష్ట్రవ్యాప్తంగా బాలల హక్కుల ప్రజా వేదిక కృషి చేస్తున్నట్టు తెలిపారు. బాలికల కోసం కేంద్ర ప్రభుత్వం 'భేటీ బచావో భేటీ పడావో' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం బాలికల రక్షణ కోసం షీ టీం, కల్యాణలక్ష్మి పథకాలు తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు నగేశ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కోతి యాదగిరి, గవ్వ కమలమ్మ, ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు గవ్వ వంశీధర్ రెడ్డి , సామాజిక కార్యకర్త డాక్టర్ వేల్పుల జయశంకర్, పాఠశాల కళాశాల సిబ్బందితో పాటు తదితరులున్నారు.



# దుబ్బరాజేశ్వరస్వామి జాతర గోడ ప్రతిని ఆవిష్కరించిన ఎస్పీ

**ప్రజానావ, వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లిలో ఈనెల 28 నుంచి జరిగే శ్రీ దుబ్బరాజేశ్వరస్వామి వారి జాతర గోడ ప్రతి (వాల్ పోస్టర్ )ని శుక్రవారం ఎస్పీ అఖిల్ మహాజన్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్పీ అఖిల్ మహాజన్‌ని రాజన్న కండువా కప్పి సన్మానించారు. రెండు రోజుల పాటు జరిగే శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి జాతరకు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాగయ్యపల్లి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బండి కొండయ్య, గుంటి కొమురయ్య, రొండి శేఖర్, బండి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభ విజయవంతం



**ప్రజానావ, హుస్నాబాద్:** హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం గోవర్ధనగిరిలో ప్రజా పాలన గ్రామసభ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో అధికారులు ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎమ్మార్వో అనంతరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవారికి చేరుతాయన్నారు. జాబితాలో పేరులేని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రమ్యశ్రీ, ఏఈఓ శేఖర్, టీఏ శివకుమార్, కార్యదర్శి సుభాష్, మాజీ ప్రజా ప్రతినిధులు, పిసర రాములు, ఎంపీటీసీ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుడు పంగ మహేందర్ రెడ్డి, నాయకులు, దామర రమేశ్, మేడబోయిన సారయ్య, ఇసంపల్లి మల్లయ్య, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో అదనపు గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రజానావ, బెల్లంపల్లి:** బెల్లంపల్లి మండలం చర్లపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అదనపు గదులను శుక్రవారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో సరిపడా గదులు లేకపోవడంతో పిల్లలు చెట్ల కింద చదువుతున్నారని, ఈ మేరకు నిధులు మంజూరు చేయించి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చక్కటి వాతావరణంలో మంచి విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులున్నా తమ దృష్టికి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మీటింగ్‌కు తరలిన నేతలు



**ప్రజానావ, తిమ్మాపూర్:** కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ శుక్రవారం కరీంనగర్‌లో పలు అభివృద్ధి, ప్రారంభోత్సవ కార్యక్రమాల అనంతరం హౌసింగ్ బోర్డ్ లో ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్ కు తిమ్మాపూర్ బీజేపీ శ్రేణులు జ్యోతిష్మతి కళాశాల నుంచి భారీ వాహన ర్యాలీతో కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ పబ్లిక్ మీటింగ్ కు తరలి వెళ్లారు. ఈ వాహన ర్యాలీని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు గడ్డం అరుణ్, తిమ్మాపూర్ మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బోనాలమోహన్ లు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో తిమ్మాపూర్ మండల నాయకులు, జిల్లా ఈసీ మెంబర్ బూట్ల శ్రీనివాస్, ఓబీసీ మండల అధ్యక్షుడు దురుశెట్టి రమేశ్, బీజేపీ మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఈసీ మెంబర్ బండి సాగర్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్, అన్నాడి రమణారెడ్డి, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మారవేని మహేశ్‌కు ఘన సన్మానం

ప్రజానావ, వేములవాడ: అఖిల భారత యాదవ మహాసభ వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన మారవేని మహేశ్‌ను శుక్రవారం సంకెపల్లి గ్రామ యాదవ కులస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహేశ్ మాట్లాడుతూ యాదవ కులస్తులు రాజకీయపరంగా, విద్య, ఉద్యోగపరంగా యువకులు ఎదిగేందుకు అహర్నిశలు పాటుపడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలయ్య, చెన్నయ్య, బాలయ్య, మల్లేశం, పరుశురామ్, ఎల్లయ్య, రమేశ్, గంగయ్య, మహేశ్, శంకర్, మల్లేశ్, మహేశ్, గంగరాజు, వేణు, రవి, అంజయ్య, నర్సయ్య, పర్శరాములు, గంగరాజు, కార్తీక్, శ్రీకాంత్, నవీన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
6
శనివారం
25 జనవరి 2025

# శెభాష్ బండి..



- ఫలించిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కృషి
- కేంద్ర మంత్రి కట్టర్ పర్యటనతో 'డంప్ యార్డ్' సమస్యకు తెరపడే అవకాశం
- రాజకీయాలకు అతీతంగా అందరినీ ఒకే వేదికపై తీసుకొచ్చిన సంజయ్
- మాకు రాజకీయం కంటే కరీంనగర్ అభివృద్ధే లక్ష్యమని ప్రకటించిన ముగ్గురు నేతలు
- తెలంగాణకు దక్కాల్సిన వాటాకంటే అధిక ఇండ్లు మంజూరుకు కేంద్రం హామీ
- కరీంనగర్ పర్యటన ఏర్పాట్లపట్ల మనోహర్ లాల్ కట్టర్ ఫిదా

**ప్రజానావ, కరీంనగర్:** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కృషి ఫలించింది. కరీంనగర్ ప్రజలను ఏళ్ల తరబడి వేధిస్తున్న 'డంపింగ్ యార్డ్ ' సమస్యకు కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ పర్యటనతో ఎట్టకేలకు పరిష్కారం లభించేలా చేయడంలో సంజయ్ విజయవంతమయ్యారు. డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరిస్తానని, అందుకు ఎంత ఖర్చయినా కేంద్రమే భరిస్తుందని బహిరంగ సభ వేదికగా కేంద్ర మంత్రి హామీ ఇవ్వడంతో కరీంనగర్ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. బండి సంజయ్ చేసిన కృషితోనే ఇది సాధ్యమైందని రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు, ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. మరోవైపు కేంద్ర హౌసింగ్ మంత్రిగా ఉన్న కట్టర్ కరీంనగర్ వేదికగా తెలంగాణ రాష్ట్రానికి అధిక సంఖ్యలో ఇండ్లు కేటాయిస్తామని ప్రకటించడం మరో సానుకూల పరిణామం. 'ఈ ఏడాది కోటి ఇండ్లను దేశవ్యాప్తంగా నిర్మించాలని కేంద్రం నిర్ణయించింది. అందులో తెలంగాణకు రావాల్సిన వాటా కంటే అధికంగా కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నాం'అని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి చేసిన తాజా ప్రకటన రాష్ట్రంలో ఇండ్లులేని పేదల పాలిట వరంగా మారనుంది. కట్టర్ హామీపట్ల రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మరో మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం సంతోషం వ్యక్తం చేశారు. 'గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లను నిర్మించకుండా పేదల పొట్టకొట్టింది. నిలువ నీడ లేకుండా చేసింది. ఫలితంగా రాష్ట్రంలో 65 లక్షల కుటుంబాలకు పైగా ఇండ్లు కావాలని ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్నారు. కేంద్రం అధికంగా ఇండ్లను మంజూరు చేస్తే పేదలకు గూడు లభిస్తుంది' అని పొంగులేటి శ్రీనివాసరెడ్డి కరీంనగర్ బహిరంగ సభా వేదికగా పేర్కొన్నారు.

## బండి వినతితో ఆనాడే స్పందించిన కేంద్ర మంత్రి

కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ను కరీంనగర్ తీసుకురావడంతో పాటు హామీలు ఇప్పించడంలో స్థానిక ఎంపీ, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. కరీంనగర్ లో ఏళ్ల తరబడి వేధిస్తున్న" డంపింగ్ యార్డ్" సమస్యకు ఎట్లాగైనా పరిష్కరించాలని కంకణం కట్టుకున్న బండి సంజయ్ కుమార్ కొద్దిరోజుల క్రితమే ఈ విషయాన్ని మనోహర్ లాల్ కట్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కరీంనగర్ డంపింగ్ యార్డ్ ద్వారా దాదాపు 10 డివిజన్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, అనేక రోగాలతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించడం ద్వారా కరీంనగర్ ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. బండి వినతిపట్ల ఆనాడే మనోహర్ లాల్ కట్టర్ సానుకూలంగా స్పందించారు. తాజాగా నేడు కరీంనగర్ బహిరంగ సభా వేదికగా 'డంప్ యార్డ్' సమస్యను పరిష్కరిస్తామని, అందుకు ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధమని హామీ ఇవ్వడంతో బీజేపీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## రాష్ట్ర రాజకీయాల్లో శుభపరిణామం

ఇంకోవైపు కరీంనగర్ అభివృద్ధి విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కూడా సంజయ్‌తో కలిసిరావడం కరీంనగర్ ప్రజలతో పాటు రాష్ట్ర రాజకీయాల్లోనే చర్చనీయాంశమైంది. జెండా, ఎజెండాలు వేరైనా కరీంనగర్ అభివృద్ధి విషయంలో తమది ఒకే మాట అని, కరీంనగర్ అభివృద్ధే తమకు ప్రధాన ఎజెండా అని ఈ సభా వేదికంగా ముగ్గురు నేతలు ప్రకటించడం విశేషం. రాజకీయ వైషమ్యాలను పక్కనపెట్టి ప్రజా సమస్యలపై కలిసి రావడం శుభ పరిణామమని, ఈ విషయంలో బండి సంజయ్ తీసుకున్న చొరవ అభినందనీయమని కరీంనగర్ లోని మేధావులు, విద్యావేత్తలు వ్యాఖ్యానిస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఒక పార్టీపై ఇంకో పార్టీ నేతలు విమర్శించుకుంటున్న తరుణంలో కరీంనగర్ రాజకీయాలు ఆదర్శంగా నిలుస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదని రాజకీయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



బెజ్జంకి మండలంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరుస్తున్న చీలాపూర్ క్రికెట్ జట్టుకు డా.నిషాని శ్రీనివాస్ సహకారంతో ప్రముఖ న్యాయవాది, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం పేరిట టీ షర్ట్‌లను బీఎస్పీ మానకొండూర్ అసెంబ్లీ ఇన్‌చార్జి నిషాని రాజమల్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీలాపూర్ జట్టు మంచి విజయాలు నమోదు చేసి రాష్ట్ర స్థాయిలో గ్రామానికి పేరు తేవాలని కోరారు.

- ప్రజానావ, బెజ్జంకి



కరీంనగర్ స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు వచ్చిన కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్ హెలిప్యాడ్ వద్ద కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, మేయర్ సునీల్‌రావు ఘన స్వాగతం పలికారు. వీరి వెంట తెలంగాణ రాష్ట్ర, రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్ కూడా ఉన్నారు.

- ప్రజా నావ, కరీంనగర్



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బొప్పపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామసభలో శుక్రవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని పోలీస్ బందోబస్తుతో పాటు సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఎస్పీ వెంట డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు. ఈ సభలో స్థానిక ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు , ప్రజలు పాల్గొన్నారు.

- ప్రజానావ, సిరిసిల్ల

# సిరిసిల్లలో కేటీఆర్‌కు పరాభవం

## - కాసేపట్లో కమ్యూనిటీ హాలు ప్రారంభోత్సవం.. అధికారుల ఝలక్

**ప్రజానావ, సిరిసిల్ల:** తన సొంత ఇలాకాలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఘోర పరాభవం ఎదురైంది. జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ 5వ వార్డులో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం పూర్తికాగా శుక్రవారం ప్రారంభోత్సవానికి మున్సిపల్ పాలకవర్గం, అధికారులు సన్నాహాలు చేశారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. మరి కాసేపట్లో ఎమ్మెల్యే కేటీఆర్ వచ్చి ప్రారంభించాల్సి ఉండగా.. మున్సిపల్ అధికారులు వచ్చి ఆ కమ్యూనిటీ భవనానికి తాళం వేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాళం వేసినట్లు బీఆర్ఎస్ శ్రేణులకు సిబ్బంది సమాధానం చెప్పారు. అయితే శనివారంతో మున్సిపల్ పాలకవర్గ గడువు ముగుస్తున్న నేపథ్యంలో శిలాఫలకాలపై తమ పేర్లు ఉండాలనే ఆలోచనతోనే కమ్యూనిటీ హాల్ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధం చేసినట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. ఏదేమైనా ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసి ఆఖరు క్షణంలో తాళం వేయడంతో కేటీఆర్ తన తండ్రి సొంత నియోజకవర్గంలో పరాభవం చవిచూడాల్సి వచ్చింది.






# సంకెపల్లిలో క్రికెట్ పోటీలు

**ప్రజానావ, వేములవాడ:** వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు మారవేని రాజ్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను సీఐ వీరప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలోని యువకులు నాలుగు జట్లుగా (ఎస్‌కేపీ 11, విక్టరీ వారియర్స్, ఎస్‌కేపీ అవెంజర్స్, లాగన్ లయన్స్) వీడిపోయి టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. రెండు రోజులు జరిగే ఈ టోర్నమెంట్‌లో శనివారం ఫైనల్ జరగనుంది. అంతకుముందు మారవేని రాజ్‌కుమార్ నాలుగు జట్ల క్రీడాకారులకు టీషర్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లి కనుకయ్య, చింతపల్లి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు, నేతలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇరువర్గాల ఘర్షణ

## నలుగురిపై కేసు, రిమాండ్

**ప్రజానావ, ఎల్లారెడ్డిపేట:** గంభీరావుపేట మండలం ముస్తఫానగర్‌కు చెందిన రసామల్ల మహేశ్, మల్యాల సురేందర్ అనే వ్యక్తులు నుంచి గంభీరావుపేట నుంచి గ్రామానికి వెళ్తుండగా, కామారెడ్డి నుంచి ద్విచక్ర వాహనాలపై గంభీరావుపేట వస్తున్న మహ్మద్ హమీద్ హుస్సేన్, మహ్మద్ అమాన్‌ఖాన్‌లు ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నారు. ఇరువర్గాల మధ్య మాటమాట పెరిగి ఘర్షణ తీయడంతో పాటు మండల కేంద్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలించింది. ఈ ఘటన ఈ నెల 21న రాత్రి జరిగింది. ఇరువర్గాలపై కేసు నమోదు చేసి నలుగురిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం, వర్గాలకు సంబంధించిన విషయాలపై ఇతర వర్గాల మనోభావాలను కించపరిచే విధంగా ప్రవర్తించినా, మతపర అంశాల కోణంలో హింసకు పాల్పడి శాంతి భద్రతలకి విఘాతం కలిగించేలా ప్రవర్తించినా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ఎవరూ ఎలాంటి ఉద్వేగాలకు లోనుకాకుండా సంయమనం పాటిస్తూ శాంతి భద్రతల సంరక్షణకు పోలీస్ శాఖకు సహకరించాలని సీఐ కోరారు.

# మున్సిపల్ చైర్‌పర్సన్లు, బీఆర్ఎస్ కౌన్సిలర్లకు ఆత్మీయ సన్మానం

**ప్రజానావ, సిరిసిల్ల:** సిరిసిల్ల పట్టణంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ శుక్రవారం పర్యటించారు. పట్టణంలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక తెలంగాణ భవన్ లో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్పర్సన్ ల కు, బిఆర్ఎస్ కౌన్సిలర్లకు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ 2014 కు ముందు మున్సిపల్ వ్యవస్థను చిన్నచూపు చూసేవారని, ముఖ్యమంత్రి కెసిఆర్ బాధ్యతలు చేపట్టిన అనంతరం మున్సిపల్ వ్యవస్థకు దేశ స్థాయిలో గుర్తింపు తెచ్చారన్నారు. ప్రణాళిక బద్ధంగా పనిచేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి అత్యధిక అవార్డులు సాధించారని గుర్తు చేశారు. 2023 ఎన్నికల ముందు తాను మంత్రిగా ఉన్న సమయంలో సిరిసిల్ల బల్దియాకు రూ. 40 కోట్లు కేటాయిస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వాటిని రద్దు చేశారని మండిపడ్డారు. ఈ 13 నెలల కాలంలో లక్షా 40 వేల కోట్లు అప్పు చేశారే తప్ప ప్రజలకు చేసిందేమి లేదని విమర్శించారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను ఆగం చేసి అభివృద్ధి చేయడం మరిచిపోయారని అన్నారు. 2023 డిసెంబర్‌లో ప్రజాపాలన పేరుతో కోటి ఆరు లక్షల దరఖాస్తులు స్వీకరించి ఒక్క కొత్త పథకాన్ని అమలు చేయలేకపోయారన్నారు. ఇంకా ఎన్నికలకు నాలుగేళ్ల సమయం ఉందని, ఈ లోపు ప్రజలకు పనిచేసి చూపించాలన్నారు. ప్రజాపాలన సభలో మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరై ప్రజలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.



# సుప్రీం తీర్పును అమలు చేయకపోవడం బాధాకరం

## ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

## సిరిసిల్లలో 'లక్ష డప్పులు.. వెయ్యి గొంతుకలు' సన్నాహాక సదస్సు

ప్రజానావ, సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 'లక్ష డప్పులు.. వెయ్యి గొంతుకలు' సన్నాహాక సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరై మాదిగ సామాజిక వర్గాన్ని ఉద్దేశించి మాట్లాడారు. దేశంలో అత్యున్నతమైన న్యాయస్థాన వ్యవస్థలో ముఖ్యమైన సుప్రీంకోర్టు ద్వారా ఏఎస్సీ సామాజిక వర్గంలో ఏబీసీడీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరచుకోవచ్చని తీర్పునిచ్చినా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేయకపోవడం బాధాకరమన్నారు. సుప్రీంకోర్టు న్యాయ తీర్పును కూడా ధిక్కరిస్తున్నందుకు ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ మాదిగ సామాజిక వర్గం పెద్ద ఎత్తున స్పందించి ఫిబ్రవరి 7 నిర్వహించే లక్ష డప్పులు, వేల గొంతుకల సభకు మాదిగ సామాజిక వర్గ ప్రజలు తరలివచ్చి మన హక్కులను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మాదిగ కుల బాంధవులు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు కత్తెర దేవదాస్, ఖానాపురం లక్ష్మణ్, ఆవునురి ప్రభాకర్, గుండ థామస్, బొడ్డు రాములు, బిక్షపతి, చంద్రమౌళి, ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

శనివారం
25 జనవరి 2025



## షమీని ఆడించకపోతే ఆ వార్తలే

# నిజమనుకొనే ప్రమాదం

### భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా



ఇంగ్లండ్‌తో భారత్ టీ20 సిరీస్ ఆడుతోంది. దాదాపు 14 నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగు పెట్టేందుకు సిద్ధమైన సీనియర్ పేసర్ మహ్మద్ షమీని మేనేజ్‌మెంట్ ఎంపిక చేసింది. కానీ, ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో అతడు బరిలోకి దిగలేదు. దీనికి కారణం ఏంటనేది కెప్టెన్ సూర్య కుమార్‌తోపాటు ఓపెనింగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ ఇప్పటికే వెల్లడించారు. పిచ్ పరిస్థితుల ఆధారంగా ముగ్గురు స్పిన్నర్లను తీసుకోవాల్సి వచ్చిందని.. ఒకే ఒక్క ప్రధాన పేసర్‌తో ఆడినట్లు తెలిపారు. అయితే, మ్యాచ్‌కు ముందు ప్రాక్టీస్ సెషన్‌లో షమీ మోకాలికి బ్యాడ్ వేసుకొని బౌలింగ్ సాధన చేసిన వీడియోలు, ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. అతడి మోకాలిలో మళ్లీ స్వల్ప వాపు వచ్చిందనే వార్తలు చక్కర్లు కొట్టాయి. దీంతో ఇలాంటి వాటికి ముగింపు పలకాలంటే షమీని ఆడించాలని భారత మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా సూచించాడు. మేనేజ్‌మెంట్ చెబుతోన్న కారణాలు సరిగ్గా లేవనిపిస్తోందని వ్యాఖ్యానించాడు. "ఐదు టీ20ల సిరీస్‌లో ఒక మ్యాచ్ ముగిసింది. ఇంకా నాలుగు మిగిలి ఉన్నాయి. తొలి మ్యాచ్‌లో షమీని ఆడించలేదు. అతడికి తుది జట్టులో అవకాశం కల్పించలేదంటే వందశాతం ఫిట్‌గా లేడని అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. 'పిచ్ బాగోలేదు.. అందుకే అదనంగా స్పిన్నర్‌ను తీసుకున్నాం. రవి బిష్ణోయ్‌తో కలిపి ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగాము' అని చెబుతున్నారు. కానీ, నాకు ఆ సమాధానం సరిగ్గా లేదనిపిస్తోంది. ఇలాంటి వాటిని పక్కన పెట్టేసి.. షమీని ఆడించాలి. ఇంకా నాలుగు మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. తరచూ వేదికలు మారుతూ ఉండాలి. అయినా అతడిని ఆడించలేదంటే ఇంకా పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్ సాధించలేదనే భావించాలి. ఈ విషయంలో ఫ్యాన్స్ తీవ్ర ఆందోళనతో ఉన్నారు. కీలకమైన ఛాంపియన్స్ ట్రోఫీ ముందుంది. ఈ క్రమంలో షమీకి మరిన్ని అవకాశాలు ఇవ్వాలి. లేకపోతే అంతర్జాతీయ మ్యాచులకు తగ్గట్టు సిద్ధంకావడం ఇబ్బందిగా మారే ప్రమాదం ఉంది" అని చోప్రా వెల్లడించాడు. రెండో టీ20 మ్యాచ్ శనివారం చెన్నై వేదికగా జరగనుంది.

### ఇది నిర్భయంగా ఆడే జట్టు : సంజయ్ మంజ్రేకర్

ఇంగ్లండ్‌పై అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడిన యువ ఓపెనర్ అభిషేక్ శర్మను మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ అభినందించాడు. "నూతన భారత జట్టు నిర్భయంగా ఆడుతోంది. ఇలా చూడటం చాలా ఆనందంగా ఉంది. ఎవరూ కూడా వ్యక్తిగత మైలురాళ్ల కోసం చూడటం లేదు. నిస్వార్థ క్రికెటర్ ఎప్పుడైనా సరే టీ20ల్లో అత్యంత డేంజరస్ బ్యాటర్" అని వ్యాఖ్యానించాడు. అభిషేక్ కేవలం 34 బంతుల్లోనే 79 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

## భారత్‌కు అదృష్టం

# కలిసొచ్చింది

### రెండో టీ20లో వదిలిపెట్టం : ఆర్చర్




భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య ఐదు టీ20ల సిరీస్ కొనసాగుతోంది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. పర్యటక జట్టు నిర్దేశించిన 133 పరుగుల లక్ష్యాన్ని 13 ఓవర్లలోపే టీమ్ ఇండియా ఛేదించింది. అయితే, భారత బ్యాటర్లకు అదృష్టం కలిసొచ్చి విజయం ఆ జట్టు సాధించిం దని.. రెండో టీ20లో మాత్రం వదిలే ప్రసక్తే లేదని ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ వ్యాఖ్యానించాడు. చాలా బం తులు గాల్లోకి లేచి ఫీల్డర్లకు దూరంగా వెళ్లడంతో భారత బ్యాటర్లు ఔట్ కాలేదన్నాడు. అవన్నీ జరిగితే టాప్ 6 బ్యాటర్లను 40 పరుగులకే కట్టడి చేసేవాళ్లమన్నాడు. రెండో మ్యాచ్ చెన్నై వేదికగా శనివారం జరగనుంది. "ఈడెన్ గార్డెన్స్ పిచ్ ఇతర బౌలర్లతో పోలిస్తే నాకు కాస్త అదనంగా సహకరించింది. ఇతరులూ మంచిగానే బౌలింగ్ చేశారు. కానీ, బ్యాటర్లకు అదృష్టం కలిసొచ్చింది. కొన్ని బంతులు గాల్లోకి లేచినా.. ఫీల్డర్లకు కాస్త దూరంగా పడ్డాయి. అయితే, వచ్చే మ్యాచ్‌లో అవి సరిగ్గా చేతుల్లోనే పడతాయని భావిస్తున్నా. అలాగే భారత్‌ను 40/6కు కట్టడి చేస్తాం. ఉపఖండంలో ఆడేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. వారి బ్యాటర్లు దూకుడుగా ఆడతారు. ఈడెన్ గార్డెన్స్ మ్యాచ్‌లో మేం విజయావకాశాలను మిస్ చేసుకున్నాం. తొలుత బ్యాటింగ్‌లో త్వరగా వికెట్లను కోల్పోవడం వల్ల నష్టం కలిగింది. అలాగే ప్రత్యర్థి లక్ష్య ఛేదన సమయంలో పవర్ ప్లే అత్యంత కీలకం. కనీసం మూడు లేదా నాలుగు వికెట్లు తీస్తే మాత్రం మ్యాచ్‌పై పట్టు సాధించేందుకు అవకాశం ఉండేది. అప్పుడు మధ్య ఓవర్లలో ఆట మరోలా సాగేది. ఈడెన్ గార్డెన్స్‌లో చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. తర్వాత మ్యాచ్‌లో తప్పకుండా గెలుస్తాం" అని ఆర్చర్ వెల్లడించాడు.



## వీరేంద్ర సెహ్వాగ్ జంట విడిపోనుందా..?

సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉండే టీమ్‌ఇండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్.. ఈసారి వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయంతో వార్తల్లో నిలిచారు. ఈ మాజీ క్రికెటర్ తన 20 ఏళ్ల వైవాహిక బంధానికి స్వస్తి పలుకుతున్నట్లు తెలుస్తోంది. తన భార్య ఆర్తి అహ్లావత్‌తో విడిపోతున్నట్లు సమాచారం. వీరిద్దరూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడంతో ఈ వార్తలు గుప్పుమన్నాయి. వీరేంద్ర సెహ్వాగ్ 2004 డిసెంబరులో ఆర్తి అహ్లావత్‌ను వివాహం చేసుకున్నారు. వీరికి ఆర్యవీర్, వేదాంత్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. దాదాపు రెండు దశాబ్దాల పాటు వైవాహిక బంధంలో ఉన్న వీరి మధ్య కొన్ని నెలల కిందట మనస్పర్థలు తలెత్తినట్లు తెలుస్తోంది. దీంతో వీరిద్దరూ కొంతకాలంగా విడివిడిగా ఉంటున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే సెహ్వాగ్ చేసే ఇన్‌స్టా పోస్టుల్లో సతీమణి కన్పించకపోవడంతో వీరిద్దరూ విడిపోతున్నారనే ఊహాగానాలు మొదలయ్యాయి. గతేడాది దీపావళి పర్వదినం నాడు సెహ్వాగ్.. తన కుమారులు, తల్లితో దిగిన ఫొటోలను పంచుకున్నారు. చివరిసారిగా 2023లో తమ పెళ్లి రోజు సందర్భంగా భార్యతో దిగిన ఫొటోను పోస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆర్తిని తన ఇన్‌స్టా ఖాతాలో అన్‌ఫాలో చేయడంతో విడాకుల వార్తలకు మరింత బలం చేకూర్చినట్లయ్యింది. అయితే, ఈ వార్తలపై సెహ్వాగ్ నుంచి గానీ, ఆయన భార్య నుంచి గానీ ఎలాంటి స్పందన రాలేదు.

## జకోవిచ్ వాకోవర్.. ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌కు అలెగ్జాండర్ జ్వెరెవ్



కెరీర్‌లో 25వ గ్రాండ్ స్లామ్‌ను నెగ్గాలనే లక్ష్యం తో ఉన్న సెర్బియా టెన్నిస్ స్టార్ నొవాక్ జకోవిచ్‌ను గాయం ఇబ్బంది పెట్టింది. ఆస్ట్రేలియన్ ఓపెన్ 2025 సెమీస్‌లో అలెగ్జాండర్ జ్వెరెవ్‌పై మ్యాచ్‌లో బరిలోకి దిగి తొలి సెట్ అనంతరం వాకోవర్ ఇచ్చేశాడు. గాయం కారణంగా ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించి.. అభిమానులకు అభివాదం చేస్తూ కోర్టును వీడాడు. దీంతో ఫ్యాన్స్ ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఈ నేపథ్యంలో జర్మనీ స్టార్ జ్వెరెవ్ ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌కు చేరాడు. ఇవాళే జరగనున్న రెండో సెమీస్‌లో విజేతగా నిలిచే ఆటగాడితో అతడు టైటిల్ కోసం పోరాడతాడు. ఇటలీకి చెందిన డిఫెండింగ్ ఛాంపియన్ సినర్‌తో అమెరికా సంచలనం బెన్ షెల్టన్ మరో సెమీస్‌లో తలపడనున్నాడు. ఆదివారం ఫైనల్ జరగనుంది.



## అంతర్గతంగా 1000 విషయాలు మాట్లాడుకుంటాం..

### బయటకు అన్నీ చెప్పం : పంత్

ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధరను సొంతం చేసుకున్న రిషభ్ పంత్ ఇప్పుడు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు కెప్టెన్‌గా నియమితులయ్యాడు. మెగా వేలంలో తీవ్ర పోటీ వచ్చినా.. లఖ్‌నవూ మాత్రం ఫైనల్ బిడ్డింగ్‌తో రూ.27 కోట్లు వెచ్చించింది. మార్చి 21 నుంచి ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభం కానుందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సోషల్ మీడియా వేదికగా వచ్చే ట్రోలింగ్, విమర్శల నుంచి జట్టు సభ్యులను ఎలా రక్షించుకుంటావనే ప్రశ్నకు పంత్ సమాధానం ఇచ్చాడు. అలాగే టీమ్ సహచరులకూ కీలక సూచనలు చేశాడు. అంతర్గతంగా సంభాషించుకొనే ప్రతి విషయాన్నీ బయటకు వెల్లడించాల్సిన అవసరం లేదని పేర్కొన్నాడు. "జట్టు అంతర్గత సమావేశాల్లో 1000 విషయాలు మాట్లాడుకుంటాం. కానీ, బయటకు వచ్చేసరికి ప్రతి ఆటగాడికీ కెప్టెన్‌గా మద్దతు ఇస్తానని చెబుతా. వారి వెనుకుండి అవసరమైన సాయం అందిస్తా. కొన్నిసార్లు ప్లేయర్లను ట్రోలింగ్ లేదా విమర్శల నుంచి రక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతి విషయం ప్లేయర్లతో చెప్పాల్సిన అవసరమూ లేదు. కొన్నిసార్లు డ్రెస్సింగ్ రూమ్ విషయాలు బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇకపోతే, ఆటగాడిగా నా ముందున్న కర్తవ్యం 200 శాతం నా అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించడమే. మైదానంలోకి దిగాక మరే ఇతర విషయం గురించి ఆలోచించను. మ్యాచ్ పరిస్థితులకు తగ్గట్టు ఆడేందుకు ప్రయత్నిస్తా. జట్టు విజయాల్లో నా భాగస్వామ్యం ఉందా? లేదా? అనేది చూసుకుంటా" అని తెలిపాడు.

### ప్రమాదం తర్వాత చాలా మారిపోయా

భారత జట్టుకు భవిష్యత్తు సారథి రిషభ్ పంత్ కావొచ్చంటూ వస్తోన్న వార్తలపైనా పంత్ స్పందించాడు. తనకు రోడ్డు ప్రమాదం జరగకు ముందు అలానే ఆలోచించేవాడినని.. ఇప్పుడు మాత్రం ఆటపైనే దృష్టిపెట్టినట్లు తెలిపాడు. "గతంలో నేనూ కెప్టెన్సీ గురించి ఆలోచించా. ప్రమాదం జరగకముందు చాలా తీవ్రంగా ఆలోచించిన దాఖలాలు ఉన్నాయి. కానీ, ఇప్పుడు మాత్రం ఏం జరగాలని ఉంటే అదే జరుగుతుందని భావిస్తున్నా. రోడ్డు ప్రమాదం చాలా అంశాలను నేర్పింది. ధోనీ గతంలో చెప్పినట్లు 'మన కర్తవ్యం మీద దృష్టిపెడితే.. ఫలితం దానంతట అదే వస్తుంది' అనే మాటలను ఇప్పుడు పాటిస్తున్నా. ఇలా చెప్పడం చాలా సులువు. కానీ, చేయడమే ఎంతో కష్టం" అని పంత్ వెల్లడించాడు.



## వన్డే టీమ్ ఆఫ్ ది ఇయర్ 2024

### ఒక్క భారత క్రికెటర్‌కూ దక్కని చోటు!




వన్డే టీమ్ ఆఫ్ ది ఇయర్ 2024 జట్టులో ఎవరు ఉన్నారో ఐసీసీ ప్రకటించింది. ఇందులో కనీసం ఒక్క భారత ప్లేయర్‌కు చోటు కల్పించకపోవడం ఇప్పుడు అభిమానుల్లో కొత్త చర్చకు దారితీసింది. 11 మందితో కూడిన ఈ జట్టుకు సారథిగా శ్రీలంక ఆటగాడు చరిత్ అసలంకను ఎంపిక చేసింది. ఉపఖండానికి చెందిన 10 మంది ప్లేయర్లకు అవకాశం ఇవ్వడం గమనార్హం. ఇక టీమ్‌లో శ్రీలంక నుంచి నలుగురు, పాకిస్థాన్ నుంచి ముగ్గురు, అఫ్గానిస్థాన్ నుంచి ముగ్గురు, విండీస్ నుంచి ఒకరికి ఛాన్స్ దక్కింది.

**కారణం ఇదేనా?**

భారత్ నుంచి ఒక్క ఆటగాడికి ఫైనల్ 11లో చోటు దక్కకపోవడానికి కారణముందని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. గతేడాది కేవలం మూడు వన్డే మ్యాచ్‌లను మాత్రమే ఆడింది. అందులో ఒక్క విజయం కూడా సాధించలేదు. టీ20 ప్రపంచ కప్‌తోపాటు, టెస్టు ఛాంపియన్‌షిప్ నేపథ్యంలో ఎక్కువగా టీ20లు, టెస్టులను మాత్రమే టీమ్‌ఇండియా ఆడింది. శ్రీలంకతోనే మూడు వన్డేల సిరీస్‌లో బరిలోకి దిగింది. ఒక్క మ్యాచ్ కూడా గెలవలేకపోయింది. తొలి రెండు మ్యాచుల్లో లంక విజయం సాధించగా.. చివరి వన్డే టైగా ముగిసింది. మిగతా జట్ల కంటే శ్రీలంక, అఫ్గానిస్థాన్, పాకిస్థాన్ ఎక్కువగా వన్డే ఫార్మాట్‌లో మ్యాచ్‌లు ఆడటంతో వారికి అవకాశం దక్కి ఉంటుందని క్రీడా పండితులు విశ్లేషిస్తున్నారు.

**టీమ్ ఇదే..**

సైమ్ అయూబ్ (పాకిస్థాన్), రహ్మానుల్లా గుర్బాజ్ (అఫ్గానిస్థాన్), పాథున్ నిస్సాంక (శ్రీలంక), కుశాల్ మెండిస్ (శ్రీలంక), చరిత్ అసలంక (కెప్టెన్) (శ్రీలంక), షెర్ఫానె రూథర్‌ఫోర్డ్ (వెస్టిండీస్), అజ్మతుల్లా ఒమర్జాయ్ (అఫ్గానిస్థాన్), వనిందు హసరంగ (శ్రీలంక), షహీన్ షా అఫ్రిది (పాకిస్థాన్), హారిస్ రవూఫ్ (పాకిస్థాన్), ఏఎం ఘజాన్‌ఫర్ (అఫ్గానిస్థాన్).

## రెండో ఇన్నింగ్స్‌లో కాస్త మెరుగైన రోహిత్-యశస్వి బ్యాటింగ్

జమ్ముకశ్మీర్‌తో రంజీ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో సింగిల్ డిజిట్‌కే పరిమితమైన భారత స్టార్ ఓపెనర్లు రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ కొంచెం పుంజుకొన్నారు. రెండో ఇన్నింగ్స్‌లో ఇద్దరూ కలిసి హాఫ్ సెంచరీ భాగస్వామ్యం నిర్మించారు. రోహిత్ మొదటి ఇన్నింగ్స్‌లో 3 పరుగులే చేయగా.. ఈసారి మాత్రం 35 బంతులను ఎదుర్కొని 28 పరుగులు సాధించాడు. ఇందులో మూడు సిక్స్‌లు, రెండు ఫోర్లు ఉన్నాయి. తనదైన శైలిలో షాట్ పిచ్ బంతిని లెగ్‌సైడ్ సిక్స్‌గా మలిచాడు. స్ట్రెయిట్‌గా కొట్టిన సిక్స్ కూడా మ్యాచ్‌కు హైలైట్. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో ఇలానే పుల్ చేయబోయి ఔటైన సంగతి తెలిసిందే. అయితే, జమ్ముకశ్మీర్ బౌలర్ యుధ్‌వీర్ వేసిన బంతిని ఆడబోయిన రోహిత్‌కు అదృష్టం కలిసిరాలేదు. బ్యాట్ ఎడ్జ్‌ను తీసుకున్న బంతిని మిడాన్‌లో అబిద్ అద్భుతంగా క్యాచ్ పట్టాడు. దీంతో హిట్‌మ్యాన్ నిరాశగా పెవిలియన్‌కు చేరాడు. కాసేపటికే యశస్వి జైస్వాల్ (26) కూడా యుధ్‌వీర్ బౌలింగ్‌లోనే ఔటయ్యాడు. అతడు తొలి ఇన్నింగ్స్‌లో 4 పరుగులకే పరిమితమైన సంగతి తెలిసిందే.

### శ్రేయస్ ఔట్ వివాదాస్పదం..

ముంబయి ఇన్నింగ్స్ 22వ ఓవర్‌లో శ్రేయస్ అయ్యర్ (17) పెవిలియన్‌కు చేరాడు. జమ్ము కశ్మీర్ బౌలర్ నబీ వేసిన ఆఫ్‌సైడ్ బంతిని ఆడే క్రమంలో బ్యాట్‌ను తాకి వికెట్ కీపర్ వైపు వెళ్లింది. అతడు క్యాచ్‌ను అందుకొని అప్పీలు చేశాడు. శ్రేయస్ మాత్రం బంతి ముందే నేలను తాకిందనే ఉద్దేశంతో క్రీజ్‌లోనే ఉన్నాడు. కానీ, అంపైర్ మాత్రం ఫీల్డింగ్ జట్టు అప్పీలుకు స్పందించి ఔట్‌గా ప్రకటించాడు. కనీసం థర్డ్ అంపైర్‌కు నివేదించకుండానే ఎలా నిర్ణయం ప్రకటిస్తారని శ్రేయస్‌తోపాటు నాన్‌స్ట్రైకింగ్‌లో ఉన్న ముంబయి కెప్టెన్ అజింక్య రహానె అంపైర్లను ప్రశ్నించారు. వారు మాత్రం సరైన క్యాచ్‌గానే భావిస్తున్నట్లు చెప్పడంతో శ్రేయస్ నిరాశగా డగౌట్‌కు చేరాడు. అనంతరం క్రీజ్‌లోకి వచ్చిన శివమ్ దూబె (0) మరోసారి డకౌట్ కావడం గమనార్హం. నబీ సంధించిన ఇన్‌స్వింగర్‌కు స్లిప్‌లో దొరికిపోయాడు.

### కష్టాల్లో ముంబయి..

దేశవాళీ క్రికెట్‌లో ముంబయి ఎదురులేని జట్టు. ఇప్పుడు హేమాహేమీ క్రికెటర్లు బరిలోకి దిగారు. అయితే, వారు పెద్దగా రాణించకపోవడంతో జమ్ముకశ్మీర్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో కష్టాల్లో పడింది. తొలి ఇన్నింగ్స్‌లో ముంబయి 120 పరుగులు చేయగా.. జమ్ముకశ్మీర్ 206 పరుగులకు ఆలౌటైంది. దీంతో 86 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ముంబయి రెండో రోజు లంచ్ బ్రేక్ సమయానికి ఐదు వికెట్లను కోల్పోయి సరిగ్గా 86 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజ్‌లో అజింక్య రహానె ఉన్నాడు.

# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



## పోలీస్ కస్టడీకి సైఫ్‌పై దాడి నిందితుడు



బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసులో నిందితుడు మహ్మద్ షరీఫుల్ ఇస్లాంను పోలీసులు బాంద్రాలోని న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు. వాదోపవాదాలు విన్న కోర్టు 5 రోజులపాటు పోలీసుల కస్టడీకి అనుమతించింది. దీంతో అతడిని బాంద్రా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జనవరి 29న మరోసారి న్యాయస్థానం విచారించనుంది. ఇక ఈ కేసు దర్యాప్తు గణనీయమైన పురోగతి సాధించిందని.. ఇతర కోణాల్లోనూ విచారించాల్సిన అవసరం ఉందని కోర్టు పేర్కొంది. తాజాగా ఈ దాడిపై పోలీసులు సైఫ్ అలీఖాన్ వాంగ్మూలాన్ని నమోదు చేశారు. దాడికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్నారు. జనవరి 16వ తేదీ తెల్లవారుజామున 2.30గంటల సమయంలో దాడి జరిగినట్లు నటుడు వివరించారు. కేర్‌టేకర్ కేకలు విని తన గదిలో నుంచి బయటకు వచ్చినట్లు చెప్పారు. దుండగుడిని పట్టుకోవడం కోసం ప్రయత్నించినట్లు తెలిపారు. అదే రోజు తెల్లవారుజామున 4.11 గంటలకు సైఫ్ ఆసుపత్రిలో చేరినట్లు లీలావతి వైద్యులు కూడా ఓ నివేదిక విడుదల చేశారు.

## యశ్ చిత్రంలో నయనతార..



యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ 'టాక్సిక్'ను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించనున్నారంటూ ఎంతో మంది కథానాయికల పేర్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ప్రాజెక్టులో నయనతార భాగమైనట్లు బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. "ప్రస్తుతం నేను రాకింగ్ స్టార్ యశ్ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నా. దీనిలో నయనతార కూడా భాగమయ్యారు. ఇంతకు మించి వివరాలను నేను ఇప్పుడే వెల్లడించకూడదు. త్వరలోనే గీతూ మోహన్ దాస్ ఓ ప్రకటన చేస్తారు. అప్పటి వరకు వేచిచూడండి" అని అక్షయ్ అన్నారు. నయనతార ఏ పాత్రలో కనిపించనున్నారనే దానిపై స్పష్టత లేదు. ఇక ఇందులో బాలీవుడ్ నటి కరీనాకపూర్ కూడా నటించనున్నట్లు తొలుత వార్తలు వచ్చాయి. అయితే వీటిపై గతంలో టీమ్ స్పందిస్తూ అధికారిక సమాచారం కోసం వేచి ఉండాలని కోరింది. ఈ చిత్రం ప్రకటించిన తర్వాత ఇప్పటి వరకు నటీనటుల గురించి వెల్లడించలేదు. అక్షయ్ ఒబెరాయ్ భాగమైనట్లు తెలుపుతూ ఇటీవల ఓ పోస్టర్ విడుదల చేశారు. యశ్ నటిస్తున్న 19వ చిత్రమిది. ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్.. అన్నది ఉపశీర్షిక. ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. 'కేజీఎఫ్' సిరీస్ విజయాల తర్వాత యశ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా యశ్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక వీడియోను టీమ్ షేర్ చేసింది. అది యూట్యూబ్‌లో భారీ వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

## ప్రతి సినిమా చివరిదిగానే భావిస్తా : సమంత

'సిటడెల్: హనీ బన్నీ'లో యాక్షన్ సన్నివేశాలతో ఆకట్టుకున్న సమంత ప్రస్తుతం సెలక్టివ్‌గా సినిమాలు చేస్తున్నట్లు వెల్లడించారు. తాజాగా ఓ ఆంగ్లమీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు. సవాలుగా అనిపించే వాటినే ఎంపిక చేసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే రాజ్ అండ్ డీకేతో కలిసి వర్క్ చేయడానికి కారణాన్ని వివరించారు. "సాధారణ సినిమాలు ఎన్నో అంగీకరించొచ్చు. కానీ, నా జీవితంలో ప్రతి దానిని చివరిదిగా భావించే దశలో ఉన్నాను. కచ్చితంగా ప్రేక్షకులపై ప్రభావాన్ని చూపే వాటిని మాత్రమే ఎంపిక చేసుకుంటున్నా. వందశాతం నేను నమ్మకపోతే పాత్రలను చేయలేను. అలాంటి కథలను మాత్రమే అంగీకరిస్తున్నా" అని చెప్పారు. రాజ్ అండ్ డీకేతో కలిసి వర్క్ చేయడానికి కారణాన్ని వివరిస్తూ.. "వాళ్లు ఎక్కువగా సవాలుగా అనిపించే పాత్రలనే రూపొందిస్తున్నారు. వారితో కలిసి వర్క్ చేయడం నాకెంతో సంతృప్తిగా ఉంటుంది. నటనకు ప్రాధాన్యత ఉండే పాత్రలు ఎక్కువగా రూపొందిస్తున్నారు. గొప్ప సినిమాలో నటించాననే భావన రాకపోతే వర్క్ చేయలేను" అని చెప్పారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన 'సిటడెల్ : హనీ బన్నీ'లో సమంత నటించారు. ఈ సిరీస్ సినీ పరిశ్రమలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే క్రిటిక్స్ ఛాయిస్ అవార్డుకు ఉత్తమ విదేశీ భాష విభాగంలో నామినేట్ అయ్యింది. ప్రస్తుతం ఆమె 'మా ఇంటి బంగారం' అనే సినిమాను ప్రకటించారు. ఇటీవలే ఆమె ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పేరుతో ఓ నిర్మాణ సంస్థని ప్రారంభించిన విషయం తెలిసిందే. అందులోనే ఈ సినిమా తెరకెక్కనుంది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడించనున్నారు.



## 'ది ఫ్యామిలీమ్యాన్3' కంప్లీట్.. ఇదే అత్యంత కఠినమైన షూటింగ్



భారత్‌లో అత్యంత ప్రేక్షకాదరణ సొంతం చేసుకున్న వెబ్‌సిరీస్‌ల్లో 'ది ఫ్యామిలీమ్యాన్' ఒకటి. ఇప్పటివరకూ రెండు సీజన్లు అలరించిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ సిరీస్ ముచ్చటగా మూడోసారి అలరించడానికి సిద్ధమైంది. మనోజ్ బాజ్‌పాయ్ కీలక పాత్ర పోషించగా.. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో 'ఫ్యామిలీమ్యాన్: సీజన్3' షూటింగ్ పూర్తయింది. ఈ సందర్భంగా టీమ్ వేడుకను నిర్వహించింది. వెబ్‌సిరీస్‌లో నటించిన నటీనటులతో పాటు, సాంకేతిక బృందం కూడా దీనిలో పాల్గొంది. మనోజ్ బాజ్‌పాయ్, గుల్‌పనాగ్, ప్రియమణితో పాటు కథానాయిక సమంత కూడా సందడి చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను క్రియేటర్స్ రాజ్ అండ్ డీకే తమ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ఫ్యామిలీమ్యాన్ సీజన్3' పూర్తయింది. ఈ సిరీస్ కోసం పనిచేసిన నటీనటులు, సాంకేతిక బృందానికి ధన్యవాదాలు. నిజంగా ఇది అత్యంత కష్టమైన షూటింగ్– ఎక్స్ వేదికగా రాజ్ అండ్ డీకే 'ఫ్యామిలీమ్యాన్ 3' షూటింగ్‌ను గతేడాది మే నెలలో ప్రారంభించారు. థ్రెట్ అనాలిసిస్ అండ్ సర్వైలెన్స్ సెల్‌లో ఇంటెలిజెన్స్ ఆఫీసర్‌గా పనిచేసే శ్రీకాంత్ తివారీ టీమ్ తొలి సీజన్‌లో ఉగ్రవాదుల కుట్రను భగ్నం చేయగా, సీజన్2లో తమిళ టైగర్స్ నుంచి ఎదురైన దాడిని తిప్పికొట్టింది. ఇప్పుడు మూడో సీజన్‌లో కొవిడ్–19, ఈశాన్య రాష్ట్రాలపై చైనా అటాక్స్ తదితర అంశాలను చూపించనున్నారు. ముఖ్యంగా భారత్‌ను ఇబ్బంది పెట్టేందుకు చైనా చేస్తున్న కుట్రలను శ్రీకాంత్ తివారీ టీమ్ ఎలా కనిపెట్టింది? వాటిని ప్రతిఘటించే సమయంలో ఎలాంటి సమస్యలు ఎదురయ్యాయి? వాటిని ఎలా ఎదుర్కొన్నారు? వంటి ఆసక్తికర అంశాలను ఇందులో చూపించనున్నారు. శ్రీకాంత్ తివారీ (మనోజ్ బాజ్‌పాయ్) పాత్రతో పాటు, జేకే తల్పాడే (షరీబ్ హష్మి), సుచిత్ర తివారీ (ప్రియమణి), ధృతి తివారీ (ఆశ్లేష ఠాకూర్), అరవింద్ (శరద్ ఖేల్కర్) మేజర్ విక్రమ్ (సందీప్ కిషన్) తదితర పాత్రలు మరోసారి అలరించనున్నాయి.

## 'పుష్ప 3' ఐటెమ్ సాంగ్‌లో.. జాన్వీ!



'పుష్ప' సిరీస్ చిత్రాలు ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు సాధించాయి. సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా వచ్చిన ఈ చిత్రాలను దేవిశ్రీ ప్రసాద్ అందించిన సంగీతం మరోస్థాయికి తీసుకెళ్లింది. వీటిల్లో ఐటెమ్ సాంగ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సంగతి తెలిసిందే. తాజాగా దీని మూడో పార్ట్‌లో ఐటెమ్ సాంగ్‌లో నటి జాన్వీ కపూర్ డ్యాన్స్ వేస్తే బాగుంటుందని దేవిశ్రీ ప్రసాద్ అభిప్రాయపడ్డారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దీని గురించి మాట్లాడారు. "పుష్ప 2'లోని కిస్సిక్ పాటలో ఎవరు నటించినా అంతర్జాతీయ స్థాయిలో పాపులర్ అవుతారని మాకు ముందే తెలుసు. శ్రీలీల అద్భుతమైన డ్యాన్సర్ కాబట్టి ఆమెను తీసుకుంటే బాగుంటుందని మేకర్స్‌కు చెప్పాను. ఎంతోమంది అగ్ర కథానాయికలు మొదటిసారి నా కంపోజిషన్‌లోనే ప్రత్యేక గీతాల్లో అలరించారు. పూజా హెగ్డే, సమంత, శ్రీలీల, కాజల్ అగర్వాల్ వీళ్లందరూ అగ్రస్థానంలో ఉన్నప్పుడే ఐటెమ్ సాంగ్‌ల్లో నటించారు. ఇక పుష్ప 3 సినిమాలో ఐటెమ్ సాంగ్‌లో కనిపించేవారి గురించి ఎప్పటి నుంచో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనిపై దర్శక నిర్మాతలు తుది నిర్ణయం తీసుకుంటారు. పాట ఆధారంగా హీరోయిన్‌ను ఎంపిక చేస్తారు. మంచి డ్యాన్సర్లు అయితే బాగుంటుంది. సాయి పల్లవి డ్యాన్స్‌కు నేను అభిమానిని. అలాగే జాన్వీ కపూర్ అద్భుతమైన డ్యాన్సర్. ఆమె పాటలు కొన్ని చూశాను. శ్రీదేవిలో ఉన్న గ్రేస్ ఆమెలో ఉంది. జాన్వీ అయితే ఆ పాటకు సరైన ఎంపిక అని నేను అనుకుంటున్నా. ఇలాంటి పాటలు హిట్ కావడానికి డ్యాన్స్ కూడా ముఖ్య కారణం" అని చెప్పారు. 2021లో విడుదలై సూపర్‌హిట్ అందుకున్న 'పుష్ప: ది రైజ్'కి సీక్వెల్‌గా 'పుష్ప: ది రూల్'ను తెరకెక్కించారు. 2024 డిసెంబర్‌లో విడుదలైన ఈ చిత్రం ఇప్పటికీ థియేటర్‌లలో సందడి చేస్తోంది. వసూళ్ల విషయంలో 'బాహుబలి 2' రికార్డును బ్రేక్ చేసింది. రూ.2000 కోట్లకు చేరువలో ఉంది. ఇటీవలే అదనపు సన్నివేశాలను (20 నిమిషాల నిడివి) జోడించారు. దీనికి కొనసాగింపుగా 'పుష్ప3: ది ర్యాంపేజ్' పేరుతో మూడో భాగం సిద్ధం కానుంది.

## 50 రోజులు పూర్తి చేసుకున్న 'పుష్ప2'
### ఓటీటీలో వచ్చేది అప్పుడేనా..



హైదరాబాద్: అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'పుష్ప2: ది రూల్' (%్రాబంష్ట్రజ్ఞుఖ% 2) 50 రోజులు పూర్తి చేసుకుంది. ఈ క్రమంలో అనేక రికార్డులను సైతం బద్దలు కొట్టింది. బాక్సాఫీస్ వద్ద సరికొత్త సినిమాలు వచ్చినా, చాలా థియేటర్స్‌లో 'పుష్ప2' హవా కొనసాగింది. ముఖ్యంగా ఉత్తరాది ప్రేక్షకులు అల్లు అర్జున్ నటన, సుకుమార్ టేకింగ్‌కు ఫిదా అయ్యారు. ఇప్పటి వరకూ ఈ మూవీ భారత్‌లో రూ.1230.55 కోట్లు (నెట్) వసూలు చేసిన ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. గురువారం కూడా హిందీ బెల్ట్‌లో 8.05శాతం ఆక్యుపెన్సీతో టికెట్లు అమ్ముడుపోగా, రూ.50లక్షల వసూళ్లు వచ్చాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా 'బాహుబలి2' కలెక్షన్లను సైతం 'పుష్ప2' అధిగమించింది. రూ.1800 కోట్ల మార్కును దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ మూవీ 50 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా చిత్ర బృందం సంతోషం వ్యక్తం చేస్తూ "పుష్ప2: ది రూల్' 50 ఐకానిక్ డేస్ పూర్తి చేసుకుంది. భారతీయ సినీ చరిత్రలో రికార్డులను తిరగరాసింది. అంతేకాదు, బాక్సాఫీస్ వద్ద సరికొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పింది. రీలోడెడ్ వెర్షన్‌ను ఇప్పుడు ఆస్వాదించండి" అని పేర్కొంది. 32 రోజుల్లోనే 'పుష్ప2' ప్రపంచవ్యాప్తంగా రూ.1831 కోట్లు వసూలు చేసినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఆమిర్‌ఖాన్ 'దంగల్' వసూళ్లను (రూ.2000కోట్లు) మాత్రం అధిగమించలేకపోయింది. బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన 'పుష్ప2'ను ఓటీటీలో చూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. విడుదలైన రోజు నుంచి 56 రోజుల కన్నా ముందు ఏ ఓటీటీలోనూ 'పుష్ప2' స్ట్రీమింగ్ కాదని చిత్ర బృందం ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో మూవీ ఓటీటీ స్ట్రీమింగ్‌పై సోషల్‌మీడియాలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ నెలాఖరుకు 'పుష్ప2' విడుదలై 56 రోజులు పూర్తవుతాయి. అంటే జనవరి 31 (శుక్రవారం) 'పుష్ప2'ను స్ట్రీమింగ్‌కు తీసుకొస్తారేమో చూడాలి. నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్ర స్ట్రీమింగ్‌రైట్స్‌ను దక్కించుకున్న సంగతి తెలిసిందే. డిసెంబరు 5న 3 గంటలా 20 నిమిషాల నిడివితో విడుదలైన 'పుష్ప2'కు అదనంగా మరో 20 నిమిషాల సన్నివేశాలను జత చేశారు. దీంతో సినిమా నిడివి దాదాపు 3 గంటల 40 నిమిషాలు అయింది. ఇక ఓటీటీ వెర్షన్‌లో మరికొన్ని సీన్స్‌ను యాడ్ చేస్తారన్న టాక్ వినిపిస్తోంది. దీనిపై చిత్ర బృందం నుంచి ఎలాంటి ప్రకటనా లేదు.


Printed, Published and Owned by **Adula Thirupathi,** Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO : **TELTEL/2023/87657**